విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:342 | శుక్రవారం జూలై 17, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## 9వ తరగతిలో మూడో భాష వద్దు: సుప్రీంకోర్టు



2లో

## హార్మూజ్ దాటే నౌకల్లో భారతీయుల్ని నియమించుకోవద్దు: కేంద్రం కీలక అడ్వైజరీ



పశ్చిమాసియాలో మరోసారి తీవ్రస్థాయిలో ఘర్షణ వాతావరణం నెలకొంది. హార్మూజ్ జలసంధి లో ప్రయాణిస్తోన్న నౌకలపై వరుసగా దాడులు జరుగుతున్నాయి. ఈ ఘటనల్లో భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన చేసింది. హార్మూజ్ దాటే నౌకల్లో భారతీయులను నియమించుకోవద్దని షిప్ యజమానులను ఆదేశించింది. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మారిటైమ్ అడ్మినిస్ట్రేషన్ ఎక్స్ వేదికగా అడ్వైజరీ జారీ చేసింది. గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న భద్రతాపరమైన ఆందోళనల దృష్ట్యా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.

2లో

## నీట్ (యూజీ) రీ-టెస్ట్ ఫలితాలు విడుదల..




దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ- 2026 పునఃపరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను ఎన్‌టీఏ (చీూా) గురువారం రాత్రి ప్రకటించింది. విద్యార్థులు ఈ కింది లింక్‌పై క్లిక్ చేసి తమ వివరాలను ఎంటర్ చేయడం ద్వారా స్కోరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
దాదాపు 20లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాయగా.. 11.21 లక్షల మంది అడ్మిషన్లకు అర్హత సాధించినట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. దేశవ్యాప్తంగా 66 నగరాల నుంచి 138మంది టాప్ ర్యాంకులు సాధించారని తెలిపింది. మొత్తం 720 మార్కులకు గాను 705కు పైగా మార్కులు సాధించి 17 మంది టాపర్లుగా నిలిచారు.

2లో



## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన

### 'హైదరాబాద్ ఈ ఛాంపియన్స్' యాజమాన్యం

- సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన 'హైదరాబాద్ ఈ ఛాంపియన్స్' యాజమాన్యం.
- టీజీ20 లీగ్ తొలి విజేత జట్టుకు సీఎం అభినందనలు.
- జట్టు సభ్యులకు చెక్కులు అందజేసిన సీఎం.
- టీజీ20 లీగ్‌కు అంతర్జాతీయ స్థాయి ఆదరణ లభించిందన్న రేవంత్.
- యువ క్రికెటర్ల ఎదుగుదలకు టీజీ20 లీగ్ ఉపయోగపడుతుందని వ్యాఖ్య.
- ఆటపై కమిట్‌మెంట్‌తోనే సచిన్‌లాంటి దిగ్గజాలు ఎదిగారని సూచన.
- క్రీడాకారులకు ఈనాడు--ఈటీవీ సంస్థల అండ ఉంటుందని పేర్కొన్నారు.

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి ని టీజీ 20 లీగ్ విజేత 'హైదరాబాద్ ఈ ఛాంపియన్స్' ఫ్రాంచైజీ యాజమాన్యం కలిసింది. సీఎంను కలిసిన వారిలో రామోజీ గ్రూప్ సంస్థల సీఎండీ సీహెచ్ కిరణ్, ఈటీవీ భారత్ డైరెక్టర్ బృహతి, దివిజ, ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ సాంబశివరావు, ఈటీవీ ఎండీ బాపినీడు, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, ఈ ఛాంపియన్స్ జట్టు సభ్యులు ఉన్నారు. తొలి విజేతగా నిలిచిన 'హైదరాబాద్ ఈ ఛాంపియన్స్' టీమ్‌కు సీఎం అభినందనలు తెలిపారు. అనంతరం జట్టు సభ్యులకు చెక్కులను అందజేశారు.

### టీజీ 20 లీగ్‌కు మంచి ఆదరణ దక్కింది: సీఎం రేవంత్

ఈ సందర్భంగా జట్టు సభ్యులను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. టీజీ20 లీగ్‌కు అంతర్జాతీయ మ్యాచ్‌ల తరహాలో మంచి ఆదరణ దక్కిందన్నారు. "క్రికెట్‌లో యువత ఎదిగేందుకు ఈ లీగ్ బాగా ఉపయోగపడుతుంది. ఆటపై చూపిన కమిట్‌మెంట్ వల్లే సచిన్‌లాంటి వాళ్లు ఆ స్థాయికి ఎదిగారు. 'ఈనాడు', 'ఈటీవీ' సంస్థలు మీ వెనుక నిలబడ్డాయి. క్రికెటర్లకు ఈ సంస్థలు వెయ్యి ఏనుగుల బలంతో పాటు ఎదగడానికి కావాల్సిన అన్నింటినీ ఇస్తాయి. గతంలో క్రికెటర్లకు ఇలాంటి సంస్థల అండ లభించలేదు. దేశ ప్రతిష్ఠను పెంచే క్రీడాకారులు వెలుగులోకి రావాలని ఆశిస్తున్నా" అని రేవంత్‌రెడ్డి అన్నారు.



## గోల్కొండ కోటలో ప్రారంభమైన ఆషాడ బోనాల ఉత్సవాలు



- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు
- కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ పూజలు
- వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి సురేఖ

గోల్కొండ కోట జగదాంబిక అమ్మవారి బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని లంగర్ హౌజ్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉత్సవ వేదిక వద్దకు చేరుకున్న మంత్రిగారికి అర్చకులు మంత్రోచ్ఛారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ శివసత్తులతో కలిసి అమ్మవారికి తొలి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. సాంస్కృతిక కళాకారుల కోరిక మేరకు మంత్రి సురేఖ ఈరగోల చేతిలో ధరించి, వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ రూపొందించిన ఆషాడ బోనాల ఉత్సవాల బుక్ లెట్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ ఆవిష్కరించారు. జగదాంబిక ఆలయ కమిటీకి ప్రభుత్వం తరపున రూ. 11 లక్షల చెక్కును ఇరువురు మంత్రులు కలిసి అందజేశారు.

2లో



## గల్లా జయదేవ్‌కు ఆంధ్రప్రదేశ్ క్షమాపణ చెప్తోంది: మంత్రి నారా లోకేశ్

అమరావతి: అమరరాజా గ్రూప్ సీఎండీ, మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌కు ఆంధ్రప్రదేశ్ క్షమాపణ చెప్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అమరరాజా సంస్థను గత ప్రభుత్వం వేధింపులకు గురి చేయకుండా ఉండాల్సిందన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో లోకేశ్ పోస్ట్ చేశారు.

2లో

## జగన్నాథ రథయాత్రలో అపశృతి

### తొక్కిసలాటలో ఊపిరాడక ఒకరు మృతి

### పందమందికి పైగా భక్తులకు గాయాలు



పూరీ, జూలై 16: ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్ర సందర్భంగా గ్రాండ్ రోడ్డులో భారీ రద్దీ కారణంగా తొక్కిసలాట తరహా పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, 100 మందికి పైగా భక్తులు గాయపడ్డారు.

➤ గాయపడిన వారిని సహాయక సిబ్బంది వెంటనే ఆసుపత్రులకు తరలించారు. రద్దీ కారణంగా ఓ భక్తికి ఊపిరాడక స్పృహ తప్పగా, జిల్లా ఆసుపత్రికి తరలించేలోపే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

2లో







- భారీ రద్దీతో తొక్కిసలాట ఒక భక్తి మృతి
- 100 మందికి పైగా గాయాలు
- గాయపడిన వారికి చికిత్స
- భద్రతను కట్టుదిట్టం చేసిన అధికారులు

## నెల రోజుల్లో భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం: రామ్మోహన్ నాయుడు



దిల్లీ: నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఉడాన్ 2.0 పథకం అమలు తీరుతెన్నులపై వర్క్‌షాప్‌లో పాల్గొన్న అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు.

2లో

## ఆక్వా రైతులను ముంచింది జగనే

### మంత్రి గొట్టిపాటి రవికుమార్



- ఆక్వా రైతులకు సబ్సిడీ పునరుద్ధరణ
- జగన్ హయాంలోనే జోన్ల విభజన
- యూనిట్ విద్యుత్ రూ.1.50కే సరఫరా
- రైతుల సంక్షేమానికి కూటమి కట్టుబాటు
- రాజకీయ స్వలాభం కోసమే జగన్ యాత్రలు

2లో

# సంపాదకీయం

## సమానత్వమే జగన్నాథుని మంత్రం

శ్రీ జగన్నాథుడి ప్రార్థనలు, కీర్తనలు చిన్ననాటి నుంచి నా జ్ఞాపకాల్లో పదిలమై






ఉన్నాయి. పాఠశాలలో, కళాశాలలో చదువుకొనేటప్పుడు మహాప్రభు జగన్నాథుని భజన గీతాలు పాడటం నాకు చాలా ఆనందాన్నిచ్చేది. మహాప్రభుకి చాలా సన్నిహితంగా ఉన్న అనుభూతి కలిగేది. నేనీ మధ్య భజనలు పాడటం లేదు కానీ, ప్రతి రోజూ ఆ మహాప్రభుని స్మరిస్తాను. భజనలోని ఓ నాలుగు పదాలైనా పలకని రోజుండదు. నిజానికి మహాప్రభు నాకు దగ్గరగా ఉన్నట్టు భావిస్తుంటాను. కష్ట సమయాల్లో ఆయన నాకు అండగా ఉన్నారు. ఈనాటికీ భక్త కవి మధుసూదనరావు రచించిన పాటను పాడుతూనే ఉంటాను. "అంతటా ఉండే ఓ మహాప్రభూ... నువ్వు రాత్రింబగళ్లు నా తోడే ఉన్నావు... ఈ జ్ఞాపకంతో నిన్ను ఎల్లప్పుడూ పూజిస్తాను... నా పూర్ణ హృదయంతో..." అని ఆ పాటకి అర్థం.

లౌకిక విషయాలు అర్థం చేసుకొనే వయసు వచ్చేనాటికి మహాప్రభు జగన్నాథుని గొప్పదనాన్ని అర్థం చేసుకోవడం ప్రారంభించాను. మహాప్రభు జగన్నాథుని గురించి ఇంట్లో తరచూ మాట్లాడుకొనేవారు. మా గ్రామంలోనూ ఇలాంటి చర్చలే ఎక్కువగా జరుగుతుండేవి. నేను గ్రామ పాఠశాలలో చదువుతున్నప్పుడు భక్త సాల్బేగ్ రచించిన 'ఆహే నీల శైల' అనే ప్రార్థనను క్రమం తప్పకుండా పఠించేవారు. మహాప్రభు జగన్నాథుని గురించి మా టీచర్ అనేక విషయాలు చెబుతూ ఉండేవారు. "పూరీలో పెద్ద ఆలయం ఉంది. అంతటి గొప్ప ఆలయం మరొకటి లేదు! ఆ ఆలయంలో తన చెల్లెలు సుభద్ర, సోదరుడు బలభద్రునితో కలసి మహాప్రభు పూజలందుకుంటారు. మహాప్రభు జగన్నాథుడు నల్లని రంగులో, గుండ్రని కళ్లతో ఉంటారు. సుభద్ర పసుపు రంగులో, బలభద్రుడు వెన్నెల్లో వికసించిన పుష్పంలా శ్వేతవర్ణంలో ఉంటారు. ఒక్కసారి ఆ మూర్తులను చూస్తే.. ఎప్పటికీ మరచిపోం" అని చెప్పేవారు. జగన్నాథుడే మహాప్రభువనీ, ఆయన ప్రసాదమే మహా ప్రసాదమని కూడా మా టీచర్ చెప్పేవారు. ఆయన ఆలయమే 'బడ దేవుళ' లేదా పెద్ద ఆలయం. ఆయన మార్గమే బడ దాండ. అంటే ఉత్కృష్ట మార్గం. ఆయన సముద్రమే మహోదధి లేదా గొప్ప మహాసముద్రం. మయూర్భంజ్ జిల్లాలోని మా ఊరు ఉపర్‌బేడా నుంచి పురుషోత్తమ క్షేత్రం– పూరీ చాలా దూరంలో ఉంటుంది. మరి పూరీని సందర్శించే అవకాశం నాకెలా వస్తుంది? నేను పెద్దయ్యాక, భువనేశ్వర్‌కి వెళ్లాను. అక్కడ బాలికల ఉన్నత పాఠశాల యూనిట్––2లో చేరాను. అక్కడే వసతిగృహంలో ఉండేదాన్ని. అక్కడ ఉన్నప్పుడే పూరీ, భువనేశ్వర్, కోణార్క్ సందర్శించే అవకాశం నాకు లభించింది. మొదటిసారి మహాప్రభును దర్శించుకున్న జ్ఞాపకం ఇప్పటికీ నా మదిలో స్పష్టంగా ఉంది. ఎంత అద్భుతమైన ఆలయం! ఎంత తేజోవంతమైన దేవతా మూర్తులు! వాటిని మరచిపోగలమా?

ఎవరైనా మహాప్రభు జగన్నాథుని రథయాత్రను మరచిపోగలరా? శ్రీ క్షేత్రలో ఏడాదిలోని పన్నెండు నెలల్లో పదమూడు ఉత్సవాలు జరుగుతాయి. కానీ రథయాత్ర వైభవం మాత్రం అద్వితీయం. మహాప్రభు దర్శనం కోసం ఏడాది పొడవునా భక్తులు ఆలయాన్ని సందర్శిస్తారు. కానీ ఏడాదికోసారి మహాప్రభువే ఆలయాన్ని వదలి విశాల పథంలో గుండిచా ఆలయానికి చేరుకొని భక్తులకు దర్శనమిస్తారు. మూడు అద్భుతమైన రథాలపై.. చక్రరాజ సుదర్శనునితో పాటు.. ముగ్గురు దేవతామూర్తులు గుండిచా ఆలయానికి చేరుకుంటారు. అక్కడే ఏడు రోజులు ఉండి, ఆ తర్వాత తిరుగు ప్రయాణమవుతారు. అత్యంత వైభవోపేతమైన ఈ మహాప్రభు ఉత్సవానికి సాటి లేదు.

చిన్నతనం నుంచి మహాప్రభు జగన్నాథుని భక్తురాలిని. నేను అత్యంత భక్తిభావంతో కొలిచే దైవం ఆయన. నా జీవితంలో ఒడిదొడుకులను నిర్ణయించేది ఆయనే. నా సుఖదుఃఖాలకు ఆయనే మూలం. నా జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాను. ఆ సమస్యలన్నింటి నుంచి మహాప్రభు నన్ను బయటకు తీసుకొచ్చారు. ఎంతైనా నేను ఆయన బిడ్డనే కదా.

భారత రాష్ట్రపతి పదవికి నన్ను అభ్యర్థిగా ప్రకటించినప్పుడు.. నేను భక్తిపూర్వకంగా మహాప్రభుని తలచుకున్నాను. 'నన్ను ఇంత పెద్ద స్థాయికి తీసుకెళుతున్నావు. నన్ను ముందుకు నడిపించు. ఎప్పుడూ నాతోనే ఉండు' అని ప్రార్థించాను. ఆయన నా మొర ఆలకించారు. నా ప్రార్థనకు ఆయన ఎప్పుడూ స్పందిస్తారు. నేను రాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తరుణంలో.. రథయాత్ర ఉత్సవం జరిగింది. నేను అప్పుడు ఢిల్లీలోనే ఉండాల్సి వచ్చింది. పూరీ వెళ్లడం సాధ్యం కాలేదు. రథయాత్ర రోజు ఉదయమే నేను ఢిల్లీలోని హౌజ్‌ఖాస్‌లో ఉన్న శ్రీ జగన్నాథుని ఆలయానికి వెళ్లాను. మహాప్రభు దర్శనం చేసుకున్నాను. నా హృదయం ఆనందంతో ఉప్పొంగిపోయింది. ఆయన నాపై తన ఆశీస్సులను కురిపించారు. పూర్తి విశ్వాసంతో నేను నామినేషన్ దాఖలు చేశాను. అత్యంత ఉత్సాహంతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాను. 2022 జూలై 25న రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయడానికి పార్లమెంట్ సెంట్రల్ హాలుకి వెళుతూ... దారిలో నేను మహాప్రభు జగన్నాథుని స్మరిస్తూనే ఉన్నాను. ఆయన ఆశీస్సులతో, కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రాష్ట్రపతిగా నేను మొదటిసారి ప్రసంగించినప్పుడు ఆయన నాతోనే ఉన్నట్టు అనిపించింది.

అయినప్పటికీ.. మహాప్రభు దర్శనం కోసం నా హృదయం పరితపించింది. రోజులు గడచిపోతున్నాయి కానీ పూరీ వెళ్లడం సాధ్యం కాలేదు. ఆయన అనుమతిస్తేనే తప్ప ఎవరికైనా ఆయన దర్శనం ఎలా లభిస్తుందని నాకు అనిపించింది. 'మహాప్రభూ! నేనేదైనా తప్పు చేసి ఉంటే నన్ను క్షమించండి. దయచేసి నన్ను పూరీకి పిలిచి.. మీ దర్శన భాగ్యం ఇవ్వండి' అని మౌనంగా ప్రార్థించాను. భావాలకు లేదా భావోద్వేగాలకు కూడా ఆయనే మహాప్రభు. నా ఆలోచనలను ఆయన ఎలా అర్థం చేసుకోకుండా ఉంటారు? అనతి కాలంలోనే పూరీ పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఆ రోజు 2022 నవంబర్ 10. పూరీకి చేరుకున్న తర్వాత వాహన శ్రేణి శ్రీ మందిర్ దిశగా ముందుకు వెళుతోంది. పూరీలోని బడ దాండ వద్దకు చేరుకోగానే అనిర్వచనీయమైన అనుభూతి నన్ను ముంచెత్తింది. బడ దాండ శ్రీ జగన్నాథునిది. ఇక్కడ ప్రొటోకాల్ పాటించాల్సిన అవసరం ఉందా? అన్ని పుణ్యక్షేత్రాల్లోనూ క్షేత్ర రాజంగా పూరీ ప్రసిద్ధి చెందింది. దేవుళ్లకే దేవుడు మహాప్రభు. ఎలాంటి ఆలోచనలు లేకుండా నా కారుని ఆపించాను. నా కారు ఆగగానే వెనుక వస్తున్న కార్లనీ కూడా ఆగిపోయాయి. ఏం జరుగుతుందో మిగిలిన వారికి అర్థమయ్యేలోపే.. చెప్పులు లేకుండా బడ దాండపై నడవడం మొదలుపెట్టాను. అక్కడికి శ్రీ మందిర్ రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఆలయ శిఖరం మీద ఉన్న నీల చక్రం, పతిత పావన ధ్వజం మీదే నా దృష్టిని సారించి ముందుకు సాగాను.

ముందుకు నడుస్తూనే.. రోడ్డుకిరువైపులా ఉన్న బాలలు, మహిళలు, యువత, పెద్దలకు నమస్కరిస్తూనే ఉన్నాను. కానీ నా దృష్టి మాత్రం మహాప్రభుమీదే ఉంది. ఆలయ సింహద్వారానికి చేరుకొనే సరికి.. నేను స్థిమితంగా ఉండలేకపోయాను. అప్పటికే నన్ను నేను మరచిపోయాను. బడ దాండ మీద దుమ్ములోనే సాష్టాంగ నమస్కారం చేసి... ఆ మహాప్రభుకి నా ప్రణామాలు అర్పించాను. ఆ తర్వాత నేను గుడిలోకి వెళ్లాను. గర్భగుడికి చేరుకొని నలుగురు దేవతామూర్తులను దర్శనం చేసుకుని, దైవికానందంతో ఉప్పొంగిపోయాను. ఈ విశ్వానికి రక్షకుడు మహాప్రభువే.

## హర్మూజ్ దాటే నౌకల్లో భారతీయుల్ని నియమించుకోవద్దు: కేంద్రం కీలక అడ్వైజరీ

మొదటిపేజీ తరువాయి

నేవిగేషన్ హెచ్చరికలు, భద్రతాపరమైన సూచనలను ఎప్పటికప్పుడు గమనించుకోవాలని షిప్పింగ్ కంపెనీలకు భారత్ సూచించింది. నౌకాయానానికి సంబంధించిన అంతర్జాతీయ నియమావళిని కచ్చితంగా పాటించాలని చెప్పింది. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన వివరాలను షేర్ చేసింది. గల్ఫ్ ప్రాంతంలో మారుతోన్న పరిస్థితులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, భారత నావికుల భద్రతకు కట్టుబడి ఉన్నామని వెల్లడించింది.

**ఖర్గ్ ద్వీపం సీజ్.. పికాక్స్ పర్వత కాంప్లెక్స్ ధ్వంసం: అమెరికా లక్ష్యాలివే..!**

ఇటీవల యూఏఈ జెండాతో ఉన్న రెండు నౌకలపై ఇరాన్ (×త్మిఖఅ) దాడి చేయడంతో భారత సిబ్బంది ఒకరు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆ రెండు నౌకలు నేవిగేషన్ హెచ్చరికలను విస్మరించినట్లు తెలుస్తోంది. ఒమన్ తీరంలో వాణిజ్య నౌక జీఎఫ్ఎస్ గెలాక్సీపై జరిగిన దాడిలో భారత మెరైన్ ఇంజినీర్ హేరంభ్ కర్మర్కర్ గల్లంతయ్యారు. అతడిని కాపాడేందుకు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోయింది. అతడు మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఇవేకాకుండా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచి పలువురు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు.

## నీట్ (యూజీ) రీ-టెస్ట్ ఫలితాలు విడుదల..

మొదటిపేజీ తరువాయి

ఈ జాబితాలో తెలంగాణ, పంజాబ్, హరియాణా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు.

మొత్తం 720 మార్కులకు గాను 19మంది విద్యార్థులు 700కు పైగామార్కులు సాధించారు. వీరిలో ఆర్యన్ గుప్తా (పంజాబ్), పన్షుల్ బన్సల్ (హరియాణా) సంయుక్తంగా 715 మార్కులు సాధించి అదరగొట్టారు. 1492మందికి 650 కన్నా అధిక మార్కులు రాగా.. 10,160మందికి 600 మార్కులు ఆ పైన, 90,780మందికి 500 ఆపైన మార్కులు వచ్చాయి.

కేటగిరీల వారీగా పరిశీలిస్తే.. జనరల్ కేటగిరీలో 2.91లక్షల మంది క్వాలిఫై కాగా.. ఓబీసీ ఎన్‌సీఎల్‌లో 5.12లక్షలు, ఎస్సీ 1.59లక్షల మంది, ఎస్టీ 63,716మంది, జనరల్ ఈడబ్ల్యూఎస్ 95,026, పీడబ్ల్యూబీడీ 3666, పీడబ్ల్యూడీ 303మంది క్వాలిఫై అయ్యారు.

వైద్య కళాశాలల్లో సీట్ల భర్తీ కోసం తొలుత నీట్ (యూజీ) పరీక్షను మే 3న నిర్వహించగా.. ప్రశ్నపత్రం లీక్ అవ్వడంతో జూన్ 21న మరోసారి దేశ వ్యాప్తంగా రీ-ఎగ్జామ్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు దాదాపు 20లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. జులై 13న ఓంఎఆర్ షీట్లు విడుదల చేసి బుధవారం వరకు (జులై 15)అభ్యంతరాలు స్వీకరించిన ఎన్‌టీఏ అధికారులు నేడు ఫైనల్ కీని వెబ్‌సైట్‌లో ఉంచిన గంటల వ్యవధిలోనే ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.

## ఆక్వా రైతులను ముంచింది జగనే

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూలై 16 :**

ఆక్వా రైతుల విద్యుత్ సబ్సిడీ విధానాన్ని నిర్వీర్యం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు ఆక్వా రైతుల గురించి మాట్లాడటం ఆశ్చర్యకరమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. జగన్ ప్రభుత్వ హయాంలోనే ఆక్వా ప్రాంతాన్ని ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌లుగా విభజించి వేలాది మంది రైతులను విద్యుత్ సబ్సిడీకి దూరం చేశారని మంత్రి తెలిపారు. జగన్ తీసుకొచ్చిన ఈ విధానంతోనే ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.

**విద్యుత్ రాయితీల పునరుద్ధరణ**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ విధానాన్ని సరిదిద్దుతూ అర్హులైన ఆక్వా రైతులందరికీ విద్యుత్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించి ప్రతి అర్హులైన రైతన్నలకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం వ్యవసాయ రైతులతో పాటు ఆక్వా రైతులు, చేనేత కార్మికులు, స్వర్ణకారులు, నాయి బ్రాహ్మణులకు కూడా విద్యుత్ సబ్సిడీలు అందిస్తోందని వివరించారు.

**గత ప్రభుత్వ వైఫల్యాలు**

వివిధ వర్గాల జీవనోపాధికి అండగా నిలిచేలా విద్యుత్ రాయితీలను కొనసాగిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో విద్యుత్ రంగంతో పాటు ఆక్వా రంగం, ఇతర కీలక వ్యవస్థలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారం చేస్తూ జగన్ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

**కూటమి ప్రభుత్వ లక్ష్యం**

జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న యాత్రలు, పర్యటనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయ స్వలాభం కోసమేనని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

## గల్లా జయదేవ్‌కు ఆంధ్రప్రదేశ్ క్షమాపణ చెప్తోంది: మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి

"గడిచిన నాలుగు దశాబ్దాలుగా అమరరాజా కేవలం ఆంధ్రప్రదేశ్ సాధించిన అతిపెద్ద పారిశ్రామిక విజయాల్లో ఒకటిగానే కాకుండా అంతకుమించి నిలిచింది. ఈ సంస్థ ప్రపంచస్థాయి ఉత్పాదకతను సృష్టించి వేలాది మందికి ఉద్యోగాలు అందించింది. చిత్తూరుతో పాటు ఆంధ్రప్రదేశ్ పేరును భారతదేశమంతటా, ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పింది. గత ప్రభుత్వం ఈ సంస్థను వేధింపులకు గురి చేయకుండా ఉండాల్సింది. సొంత రాష్ట్రంలోనే పరిశ్రమను స్థాపించి, వృద్ధి చేయాలని భావించిన ఒక పారిశ్రామికవేత్తకు ఉండాల్సింది ప్రోత్సాహం కానీ.. బెదిరింపులు కాదు.

ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన సంస్థ తన తదుపరి వృద్ధి ప్రయాణం కోసం రాష్ట్ర సరిహద్దులు దాటి వేరే చోటికి వెళ్లాల్సి రావడం ఎంతగానో కలచివేసింది. తిరిగి నమ్మకాన్ని పునర్నిర్మిస్తున్న తరుణంలో ఏపీ పారిశ్రామిక రంగం అమరరాజాకు మళ్లీ స్వాగతం పలుకుతోంది. ఆ సంస్థ తన ప్రయాణాన్ని ప్రారంభించిన రాష్ట్రంలోనే.. భవిష్యత్తులోనూ అతిపెద్ద సువర్ణాధ్యాయాలు లిఖించబడతాయి. అమరరాజా కోసం ఏపీ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయి" అని లోకేశ్ పేర్కొన్నారు.

## గోల్కొండ కోటలో ప్రారంభమైన ఆషాడ బోనాల ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, సాంస్కృతిక శాఖ డైరక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, గోల్కొండ జగదాంబిక ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు. డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో హైదరాబాద్ లో పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాల సమర్పణతో ఎల్ నినో ప్రభావం తగ్గి, భూతల్లి శాంతించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, తెలంగాణ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రథమ ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద దేవాలయాతో పాటు, చిన్న చిన్న దేవాలయాలకు కూడా నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఆషాడ బోనాల ఉత్సవాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సంతోషంగా అమ్మవార్లను దర్శించుకుని వెళ్ళేలా సకల ఏర్పాట్లను చేసినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## జగన్నాథ రథయాత్రలో అపశృతి

మొదటిపేజీ తరువాయి

**తొక్కిసలాటలో ఊపిరిడక ఒకరు మృతి**

**వందమందకి పైగా భక్తులకు గాయాలు**

ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. గ్రాండ్ రోడ్డులో రద్దీ విపరీతంగా పెరగడంతో తొక్కిసలాట తరహా పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో ఒకరు మరణించగా 100 మందికి పైగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన సిబ్బంది క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, రద్దీ విపరీతంగా పెరగడంతో ఓ వ్యక్తికి ఊపిరాడక స్పృహ తప్పిపోయినట్టు తెలిసింది. వెంటనే ఆ వ్యక్తిని పూరీ జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్టు వైద్యులు ప్రకటించారు అయితే, ఈ విషయంపై అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. మరోవైపు, రద్దీ ఎక్కువైన ప్రాంతంలోని మిగిలిన వారిని సహాయక సిబ్బమది తక్షణం తరలించారు. సుమారు 120 మందిని ఆసుపత్రిలో చేర్చినట్టు తెలుస్తోంది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన నేపథ్యంలో రద్దీ నియంత్రణకు అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టినట్టు సమాచారం. ప్రపంచప్రఖ్యాతి గాంచిన పూరీ జగన్నాథుడి రథయాత్ర లక్షల మంది భక్తుల మధ్య గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే.

## పీపీపీతోనే వేగవంతమైన అభివృద్ధి

**కేంద్రం నిధులు, ప్రశంసలు**

విజయవాడ, తిరుపతిలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు రూ.178 కోట్ల వీజీఎఫ్‌ను కేంద్రం ఇస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మెడికల్ కాలేజీలకు రూ.1,468 కోట్ల వీజీఎఫ్ రానుందని, ఈ ప్రాజెక్టులు చేపట్టిన విధానంపై కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం–వీజీఎఫ్ పాలసీ 1.0 ను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చకు పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వేర్వేరు విధానాలను కూడా అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు.

**స్వర్ణాంధ్ర లక్ష్యాలు**

2047 స్వర్ణాంధ్ర లక్ష్యాల మేరకు ప్రతీ ఏటా పీపీపీ కింద రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కింద వీటిని చేపట్టాల్సి రావొచ్చని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం స్వర్ణాంధ్ర విజన్ మైక్రో, మ్యాక్రో లక్ష్యాలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలని అన్నారు. ఎప్పటికప్పుడు లోటుపాట్లను సరిదిద్దుకుంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పరిశ్రమలకు సరఫరా చేసే నీటి ద్వారా జలవనరుల శాఖకు ఆదాయం వస్తుందని, సాగునీటి సంఘాలు కూడా ఈ ప్రక్రియలో కీలకంగా ఉంటాయన్నారు.

**ఆస్తుల సద్వినియోగం**

ప్రతీ ప్రభుత్వ శాఖ ఫైనాన్షియల్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా ఆదాయ మార్గాలను నిర్దేశించుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు పెట్టుబడిదారుల నుంచి విశ్వాసాన్ని కలిగించేలా పీపీపీ ప్రాజెక్టులను చేపట్టాలని సీఎం సూచించారు. ఏ రంగమైనా ఏపీకి ఫస్ట్ మూవర్ అడ్వాంటేజి రావాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం వద్ద నిరర్థకంగా ఉన్న ఆస్తులను అవకాశాలుగా మలచుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని అన్ని బస్టాండ్ల వద్ద ప్రభుత్వానికి ఉన్న భూములను వాణిజ్య పరంగా వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలించాలని స్పష్టం చేశారు.

**రెసిడెన్షియల్ పాఠశాలల బలోపేతం**

పంప్డ్ స్టోరేజీ, సౌరవిద్యుత్ ప్రాజెక్టులు కూడా పీపీపీ కింద చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గనులు, నెడ్ క్యాప్, పర్యాటకం, లాజిస్టిక్స్ రంగాల్లో భారీగా ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉందని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల సంఖ్యను రెట్టింపు చేసేందుకు ఆలోచన చేస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో రహదారులకు సమీపంలోనే మినీ టౌన్‌షిప్‌లా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు.

**నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత**

బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను నైపుణ్యం ఉన్న మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. ఐఐటీ, ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లోనూ చదివేలా వీరిని తీర్చి దిద్దాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆ శాఖ ఉన్నతాధికారులు పీయూష్ కుమార్, వి.వినయ్ చంద్, రోనాల్డ్ రోస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, ఐఅండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు తదితరులు హాజరయ్యారని అధికారులు తెలిపారు.

## 9వ తరగతిలో మూడో భాష వద్దు: సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

సీబీఎస్‌ఈ పాఠ్య ప్రణాళికలో భాగంగా మూడో భాష అమలుకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తొమ్మిదో తరగతిలో కొత్త భాషను ప్రవేశపెట్టడం సరికాదని పేర్కొంది. దీనివల్ల విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుందని అభిప్రాయపడింది. దీనికి బదులు.. ఏదైనా కొత్త భాషను ఐదు లేదా ఆరో తరగతిలోనే ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి సూచించింది. తమిళనాడులో జవహర్ నవోదయ విద్యాలయాల (జేఎన్‌వీ) ఏర్పాటుకు సంబంధించిన పిటిషన్ (సీబీఎస్‌ఈ అంశంపై కాకుండా)ను విచారించిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం త్రిభాషా విధానంపై ఈ విధంగా వ్యాఖ్యానించింది.

ఆయనను కాపాడేందుకు ఏదైనా చేయండి.. వాంగ్‌చుక్ నిరాహార దీక్షపై హైకోర్టు

దేశవ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయాల్లో (జేఎన్‌వీ) త్రిభాషా విధానం అమలు అవుతున్న విషయం తెలిసిందే. అయితే, ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్న తమిళనాడు ప్రభుత్వం.. వీటిని రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు నిరాకరిస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ప్రతి జిల్లాలో జేఎన్‌వీ ఏర్పాటును సమర్థిస్తూ మద్రాస్ హైకోర్టు ఇటీవల తీర్పు ఇవ్వగా.. దీనిని సవాలు చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, సీబీఎస్‌ఈలో త్రిభాషా విధానంపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ప్రత్యేకంగా విచారణ కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## నెల రోజుల్లో భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం: రామ్మోహన్ నాయుడు

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణపనులు పూర్తయ్యాయని, ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించాలని కోరినట్టు చెప్పారు. తేదీ ఖరారైన వెంటనే.. నెల రోజుల్లో విమాన కార్యకలాపాలు ప్రారంభిస్తామని తెలిపారు.

భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఇటీవల కేంద్ర హోంశాఖ కీలక గుర్తింపు ఇచ్చింది. 'ఇమిగ్రేషన్, విదేశీయుల చట్టం–2025' పరిధిలోకి ఈ ఎయిర్‌పోర్టును చేర్చింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో కేటగిరీ–1 విమానాశ్రయాల జాబితాలో భోగాపురం 39వ స్థానంలోకి చేరింది. కేంద్ర హోంశాఖ నిర్ణయంతో ఈ ఎయిర్‌పోర్టు నుంచి అంతర్జాతీయ విమానాల రాకపోకలకు మార్గం సుగమం కానుంది. ఈ నోటిఫికేషన్‌తో ఇమిగ్రేషన్ చెక్‌పోస్ట్‌గా భోగాపురం ఎయిర్‌పోర్టు గుర్తింపు పొందింది.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 20న ధర్నా.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులను నిర్లక్ష్యం చేస్తూ వారి సంక్షేమాన్ని విస్మరించాయని ఆరోపిస్తూ ఈనెల 20న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త ధర్నాను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును బలోపేతం చేసి, కార్మికుల సంక్షేమ నిధులను పారదర్శకంగా వినియోగించాలని, కార్మికులపై విధించిన వెల్ఫేర్ సెస్‌ను రూ.12 నుంచి రూ.54కు పెంచిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,



ప్రమాద మరణ పరిహారాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ.6 వేల పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్‌షిప్‌లు, గృహ వసతి, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని, వెల్ఫేర్ బోర్డులో ఉన్న రూ.13 వేల కోట్ల నిధులను పూర్తిగా కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని, ఇసుక లేని పరిస్థితుల్లో ఉపాధి కోల్పోతున్న నిర్మాణ కార్మికులకు వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించాలని, అర్హులైన ప్రతి నిర్మాణ కార్మికుడికి 15 రోజుల్లోగా లేబర్ కార్డు జారీ చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 20న జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్, మండల గౌరవ అధ్యక్షులు గంగిశెట్టి సురేందర్, మాజీ అధ్యక్షులు దూసకంటి యాదయ్య, మాజీ కార్యదర్శి నాగిళ్ల యాదయ్య, ముఖ్య సలహాదారుడు ముక్కరి కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు పులికంటి మైసయ్య, మారేపల్లి జంగయ్య, మీసాల లక్ష్మయ్య, మైసయ్య, జంతుక జానయ్య తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం.. వల్భాపూర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న గ్రామస్తులు

**•సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన**

**ఎల్కతుర్తి, జూలై 16:(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సౌమ్య గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా ఎల్కతుర్తి పీహెచ్‌సీని లేదా ఆశా కార్యకర్తలను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు. గ్రామంలో పరిశుభ్రత పాటించడం, స్వచ్ఛమైన తాగునీటిని వినియోగించడం, నిల్వ నీరు లేకుండా



చూడడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను నివారించవచ్చని వైద్యులు వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఆరోగ్య రక్షణకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్వేత, ఉపసర్పంచ్ అనిల్, వార్డు సభ్యులు, ఏఎన్‌ఎం మమత, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఆరోగ్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.

# ఇందన్‌పల్లి అటవీ పరిధిలో అక్రమ తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న అటవీశాఖ అధికారులు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కండ్లే శ్రావణకుమార్**

ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలంలోని జూలై16 ఇందన్‌పల్లి రేంజ్ సెక్షన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది అక్రమంగా ఇసుకనుతరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్‌ను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం అటవీ శాఖ ఆధీనంలో ఉంచి సంబంధిత నిబంధనల ప్రకారం కేసు నమోదు చేయబడిందినీ కవ్వాల్ టైగర్ జోన్లోని ఎవరైనా ఇసుక



అక్రమంగా తరలించినట్లయితే కఠిన చర్యలు తప్పవని అక్రమ ఇసుక తవ్వకం మరియు రవాణాపై అటవీ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా గ్రామాల్లోని అభివృద్ధి పనులకు అనుమతి ఉన్న ఇసుక రిచ్ ల నుండి ఇసుక తీసుకుని రావాలని దీనికి ప్రభుత్వం డబ్బులు ఇస్తుంది ఐన కూడా కొంతమంది డబ్బులు మిగిలించుకోవడానికి అటవీ నుండి లేదా వాగులో నుండి మరియు గోదావరి నుండి ఇసుకను దొంగిలించి వారి స్వలాభం కోసం ప్రజల కు అటవీశాఖ పైన చేడు అభిప్రాయం వచ్చేలాగా అటవీశాఖ ను శత్రువు లాగా చూపుతున్నారు ఇసుక భూగర్భ జలాల పరిరక్షణ లో ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రజలు ఇట్టి విషయాన్ని అర్థం చేసుకొని అటవీశాఖ కు సహకరించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో ఇంధనపల్లి ఎఫ్ఆర్ఓ ఎఫ్ ఆర్ వో జి లక్ష్మీనారాయణ మరియు అటవీశాఖ అధికారులు శేషు రామ్ హనుమంతరావు శ్రీనివాస్ తన్వీర్ మరియు బెస్కాంప్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహిత గ్రామం దిశగా ధర్మా

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి జూలై 16**

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయడంలో కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామంలో గల కిరాణా దుకాణాలు వ్యాపార సంస్థలలో ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వాడుతున్న దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు ఈ తనిఖీల్లో గ్రామసర్పంచ్ మిర్యాలకర్ బాలాజీ గ్రామ ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్ వార్డు సభ్యులు కీసర కావేరి పొన్నం లక్ష్మి తంగళ్ళపల్లి సంధ్య మండల పంచాయతీ అధికారి ఆరిఫ్ పంచాయతీ కార్యదర్శి పాల్గొని వ్యాపారులకు అవగాహన కల్పించారు ఏకపక్షంగా ప్లాస్టిక్ కవర్లు నాణ్యత లేని ప్లాస్టిక్ సంచులను వాడటం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ వాటిని



వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ బ్యాగులు జనపనార సంచులను వాడాలని సూచించారు నిబంధనలను అతిక్రమిస్తే భారీ జరిమానాలు ఉంటాయని స్పష్టం చేశారు.

# భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఆస్థాన పౌరోహిత నియామకంలో వైదిక బ్రాహ్మణ సమాజానికి న్యాయం చేయండి.

**•ముఖ్యమంత్రి గారికి బ్రాహ్మణ సమాజం విజ్ఞప్తి.**

**జన సముద్రం న్యూస్ జూలై 16 బ్యూరో చీఫ్ తెంపుల్ టౌన్ భద్రాచలం.**

గత 150 సంవత్సరాలుగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో వశిష్ట సమానమైన ఆస్థాన పురోహితునిగా వైదిక బ్రాహ్మణ సమాజానకి చెందిన వారిని నియమించ డంఆనవాయితీగా వస్తోంది.

ఈమధ్య దేవస్థానం వారు విడుదల చేసిన నియామక నోటిఫికేషన్ వైదిక బ్రాహ్మణసమాజాని కివిరుద్ధంగాఉన్నట్లు ఈవర్గంవారు అభిప్రాయపడుతున్నారు.

వైదిక బ్రాహ్మణ సమాజం నుండి కోవూరు.విశ్వనాథ శాస్త్రి గారు, వజ్జల. రామచంద్రయ్య గారు, కోటేశ్వరశర్మ గారు, చల్లా. కోదండరామయ్య శర్మగారు, చెన్నా వజ్జల. వెంకటేశ్వరా వధాని,మొదలగు



వారు భద్రాచలం రామాలయంలో ఆస్థాన పురోహితులుగా బాధ్యతలు నిర్వర్తించారు. రామాలయం ఆస్థాన పురోహితులు రిటైర్ అయి మూడున్నర సంవత్సరాలు అవు తున్నా, అత్యంత ప్రధానమైన వశిష్ట సమానమైన ఆస్థాన పురోహితుని పోస్ట్ ఫిలప్ కాకుండా వైదిక బ్రాహ్మణ ద్వేషులు కుట్రలు పన్నారని సందేహించాల్సి వస్తోందని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఠ భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు అయిన రామావఝుల. రవికుమార్ ఆరోపించారు. ఆస్థాన పురోహితుని పోస్టు నియామకం నిలుపుదల చేయాలని రవికుమార్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వివాదం కోర్టులో ఉన్నందున ఆస్థాన పురోహిత పోస్ట్ నియామకం నిలుపుదల చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ మంత్రివర్యులకు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన త్రిమూర్తులకు (ముగ్గురు మంత్రులు) భద్రాచలం శాసనసభ్యునికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా లేఖల ద్వారా తెలియచేయడం జరిగిందని రామావఝుల. రవికుమార్ తెలిపారు. బ్రాహ్మణ సమాజాభి మానులైన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఈ విషయంలో వెంటనే స్పందించి ఈ పోస్ట్ వివాదం ఉన్నత న్యాయస్థానంలో ఉన్నందున ఈ నియామకాన్ని నిలుపుదల చేసి వైదికబ్రాహ్మణ సమాజానికి న్యాయం చేయవలసినదిగా బ్రాహ్మణ సమాజం వారువిజ్ఞప్తి చేశారు.

# మరమ్మత్తులు చేయలేక మంచినీటి గోస పట్టించుకోని అధికారులు



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధిజులై 17**

కూకట్పల్లి ఎల్లమ్మ బండ 124 డివిజన్ పరిధిలో పలు కాలనీలో గత 10 రోజులుగా నీటి సమస్య తలెత్తిన



పట్టించుకోని అధికారులు ఈ సమస్యపై ఏ మాత్రం పట్టించుకోవడం లేదు ప్రజల అర్ధనాదాలు వీళ్ళ చెవిన పట్టడం లేదు దాహంతో ఆల్విన్ కాలనీ

సమస్యలకు తక్షణ పరిష్కారం" కల్పిస్తామని చెప్పే ప్రభుత్వంలో, కూకట్పల్లి ఆల్విన్ కాలనీలో మాత్రం గత 10 రోజులుగా తాగునీరు కరువైంది.

200ం ఇళ్లు, 800 మంది జనం నీళ్ల కోసం పడుతున్న అవస్థలు చూసి కూడా హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులు కనీసం స్పందించడం లేదు. ఫిర్యాదులు చేసినా "చూస్తాం" అని చెప్పి ఫోన్ పెట్టేస్తున్నారు. చిన్న మరమ్మతులు చేయించలేని స్థితిలో ప్రభుత్వ అధికారులు కాంట్రాక్టర్ లు సరిగా చేయకపోయినా అధికారులు ప్రశ్నించలేకపోతున్నారు.

చిన్న పిల్లలకు పాలకు నీళ్లు లేవు. వృద్ధులు, తాగుదామంటే నీళ్లు లేవు ఉద్యోగులు రోజూ 1000 నుంచి 1800 రూపాయలు ఖర్చు చేసి ట్యాంకర్లు కొనుక్కుంటున్నారుకాలనీవాసులు పన్నులు కట్టే మాకు కనీస సదుపాయం ఇవ్వలేరా? అని మంచినీటి సమస్యతో అల్లాడి పోతున్న జనం అధికారులను వెంటనే మంచినీటిని. అందించాలి కోరుకుంటున్నరూ

# పర్యావరణ పరిరక్షణకు పెంచికలపేట గ్రామం ఆదర్శం

**•పచ్చదనమే భావితరాలకు గొప్ప కానుక: సర్పంచ్ ముప్పు శైలజ**

**ఎల్కతుర్తి, జూలై 16(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట గ్రామంలో హరితహారం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముప్పు శైలజ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం



ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. హరితహారం కార్యక్రమాన్ని ప్రజలందరూ ఉద్యమంగా భావించి విజయవంతం చేయాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. గ్రామస్థులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం



చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ గ్రామమంతా పచ్చదన సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పు శైలజ, ఉపసర్పంచ్ మర్రి అశోక్, గ్రామ కార్యదర్శి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ చెన్నమనేని





**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి జూలై 16**

ఈరోజు కొనరావుపేట మండల కేంద్రంలో బావుసాయిపేట గ్రామంలో ఇటీవల కొండగట్టులో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో అకాల మరణం చెందిన పోకల మధుకర్ ం/శీ భూమయ్య గారి కుటుంబాన్ని మరియు నిమ్మపల్లి గ్రామంలోని అనారోగ్య కారణంగా ఇటీవల అకాల మరణం చెందిన తోట స్వప్న౹/శీ రాజు గారి కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ శ్రీ చెన్నమనేని వికాస్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది

ఇట్టి కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు జిల్లా కౌన్సిల్ మెంబర్ కొట్టే రామచంద్రం మండల పదాధికారులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించే ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు చేయడం సరికాదు

**జనసముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కండ్లే శ్రావణ్ కుమార్**

జులై 16 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పేరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రజాప్రతినిధుల మాజీ ప్రజాప్రతినిధులపై ఫారెస్ట్ అధికారులు కేసులు నమోదు చేయడం బాధాకరమని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పేరం శ్రీనివాస్ అన్నారు గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం సీసీ రోడ్లు డ్రైనేజీలువంటి అభివృద్ధి పనులకుఇసుక అనివార్యమైనది గ్రామాభివృద్ధి




లక్ష్యంగాజరిగేపనుల విషయంలో సంబంధితశాఖల అధికారులు పరస్పరసమన్వయంతో వ్యవహరించి చట్టబద్ధమైన విధానంలో అవసరమైన అనుమతులు రసీదులద్వారా ఇసుకఅందుబాటులో ఉండేలాచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు అభివృద్ధిపనులకు సహకరించాల్సిన సమయంలో ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు చేయడం కంటే గ్రామ పంచాయతీలతో చర్చించి చట్టబద్ధమైన పరిష్కార మార్గాలను సూచించాలని ఫారెస్ట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు ప్రజా ప్రయోజనం గ్రామాభివృద్ధి దృష్ట్యా ఫారెస్ట్ శాఖ రెవెన్యూ శాఖ గ్రామ పంచాయతీలు పరస్పర సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు అలాగే ఇసుక అంశంపై అనవసర వివాదాలు సృష్టించడం కంటే ప్రజలకు సహకరించే విధంగా వ్యవహరించాలని ప్రజలు ఫారెస్ట్ అధికారుల మధ్య పరస్పర అవగాహన సమన్వయం ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ నాయకులు కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్ రోటిగూడెం సర్పంచ్ జిల్లా పెల్లి గోపాల్ వార్డ్ సభ్యుడు సాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రైల్వే అండర్ బ్రిడ్జిపై వినతి

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 16**

వినాయక్ నగర్‌లో ప్రతిపాదించిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ ప్రణాళికలో మార్పులు చేయాలని కోరుతూ వినాయక్ నగర్ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఈరోజు దక్షిణ మధ్య రైల్వే ఉప ప్రధాన నిర్వాహక అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినాయక్ నగర్‌లో ప్రతిపాదించిన అండర్ బ్రిడ్జిని చిన్నదిగా నిర్మించి, చంద్రగిరి కాలనీలో బస్సులు వెళ్లే విధంగా పెద్ద అండర్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. ఇలా నిర్మిస్తే స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సులభంగా సాగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, గరబోయిన నర్సింగ్ రావు, ఓం ప్రకాష్, పోచన్న, సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.



# దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణి శిబిరం.

**జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూలై 16.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండలం, పోతురెడ్డిపల్లి లో విద్యాశాఖ -సమగ్ర శిక్ష తెలంగాణ ఠ ఏ ఎల్ ఐ ఎం సి ఓ ఆధ్వర్యంలో పినపాక నియోజక వర్గ స్థాయి దివ్యాంగ విద్యార్థులకు పినపాక మండల ఎంపీడీవో సంకీర్త్ , మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య చేత్నుల మదుగా దివ్యాంగ



విద్యార్థులకు ఉపకరణాలు పంపిణి చేయడశీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఐ ఎం సి ఓ సభ్యులు, పినపాక నియోజకవర్గం లోని ఏడు మండలాల విద్యాశాఖ అధికారులు, జడ్పీహెచ్ఎస్ పినపాక ప్రధాన ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది మరియు సి ఆర్ పి ఎస్ పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులాలలో పోస్టుల భర్తీకి చర్యలు,

●టి. జి. ఎస్. డబ్ల్యు. ఆర్ ఐ, ఈ ఎస్ సమన్వయకర్త కోటూరి రామ కళ్యాణి,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 16, 2026:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న సాంఘిక సంక్షేమ గురుకులాలలో తాత్కాలిక అధ్యాపకులు, ఉపాధ్యాయుల భర్తీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ / టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త కోటూరి రామ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 9 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేసేందుకు తాత్కాలిక బోధనా సిబ్బంది ఎంపిక కొరకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సైన్స్, ఆర్ట్స్ కళాశాలలో అందుబాటులో ఉన్న ఖాళీల మేరకు తాత్కాలిక పద్ధతిన జూనియర్ లెక్చరర్ / పి జి టి/ టి జి టి/ స్పెషల్ టీచర్ల కొరకు ఈనెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా లక్షెట్టిపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో కార్యాలయ పని వేళలలో అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 25వ తేదీన జూనియర్ లెక్చరర్, పి జి టి క్యాడర్ ఖాళీలకు, 27వ తేదీన టి జి టి, స్పెషల్ టీచర్ క్యాడర్ 2 రోజులపాటు ఉదయం 9 నుండి తరగతి బోధన పరిశీలన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జూనియర్ లెక్చరర్, పి జి టి పోస్టులకు యు జి సి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి కనీసం 50 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో పి.జి. డిగ్రీ తో పాటు బి.ఈడి. అర్హత, టి జి టి పోస్ట్ కు యు జి సి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి బి.ఎస్ సి./బి. ఎ./ బి. కాం. డిగ్రీ కనీసం 50 శాతం మార్కులతో పాటు బి. ఈడి. అర్హత కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు నిర్దేశిత తేదీలలో తమ పూర్తి బయోడేటా తో పాటు ధృవపత్రాల పరిశీలన కొరకు తమ విద్యార్హతలను తెలిపే ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక జత నకలు ప్రతులను తీసుకొని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో సకాలంలో హాజరుకావాలని తెలిపారు. బాలికల విద్యాలయాలలో పనిచేయడానికి మహిళ అభ్యర్థులు మాత్రమే అర్హులని, ప్రకటించబడిన ఖాళీలలో ఎంపిక కమిటీ నిర్ణయానికి లోబడి మార్పులు ఉండవచ్చని తెలిపారు. జిల్లాలో 40 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పురుషులకు జూనియర్ లెక్చరర్ విభాగంలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటని, జువాలజీ, సివిక్స్ సబ్జెక్టులలో ఒక్కొక్క పోస్టు, పి.జి.టి. విభాగంలో మ్యాథమెటిక్స్, బయోసైన్స్, సోషల్ స్టడీస్ లో ఒక్కొక్క పోస్టు, ఇంగ్లీష్ లో 2 పోస్టులు, టి.జి.టి. విభాగంలో బయో సైన్స్ ఒక్క పోస్టు, పార్ట్ టైం హిందీ లో 4 పోస్టులు, ఆర్ట్ టీచర్ 2 పోస్టులు, లైబ్రరీ ఒక పోస్టు ఉన్నాయని తెలిపారు. మహిళలకు జూనియర్ లెక్చరర్ విభాగంలో ఇంగ్లీష్, కెమిస్ట్రీ, సివిక్స్ సబ్జెక్టులలో ఒక్కొక్క పోస్టు, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో 2 పోస్టులు, పి.జి.టి. విభాగంలో ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టులలో ఒక్కొక్క పోస్టు, టి.జి.టి. విభాగంలో మ్యాథమెటిక్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ స్టడీ లలో ఒక్కొక్క పోస్టు, హిందీ పార్ట్ టైం 4 పోస్టులు, పి.ఈ.టి./ పి.డి. 2 పోస్టులు, మ్యూజిక్ టీచర్, క్రాఫ్ట్ టీచర్, లైబ్రేరియన్, స్టాఫ్ నర్స్ లలో ఒక్కొక్క పోస్టు ఉన్నాయని తెలిపారు. జూన్ 27, 2026 నాడు లక్షెట్టిపేటలో నిర్వహించిన పార్ట్ టైం టీచర్స్ ఎంపిక డెమోకు హాజరైన వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి :

●రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్టివిస్ట్ శ్రీకాంత్ గుప్తా



**రంగారెడ్డి జిల్లా న్యూస్ (జూలై 16)జనసముద్రం** రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న ప్రైవేట్ పాఠశాలల ఫీజులను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే "ఫీజుల నియంత్రణ చట్టం" తీసుకురావాలని ఆర్టిఐ కార్యకర్త శ్రీకాంత్ గుప్తా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.విద్యా వ్యాపారమే పరమావధిగా సాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల ధనదాహానికి సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులు బలైపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గుప్తా మాట్లాడుతూ... ఫీజుల పేరుతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయని మండిపడ్డారు.విద్యా ప్రమాణాలను పెంచడం పక్కన పెట్టి,కేవలం లాభార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నడుపుతున్నారని విమర్శించారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా,విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల ప్రాంగణాల్లోనే పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్,టై,బెల్ట్,మరియు యూనిఫామ్‌లను విక్రయిస్తూ ప్రైవేట్ యాజమాన్యాలు దోపిడీకి తెరలేపుతున్నాయని మండిపడ్డారు.బయట మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు ఈ వస్తువులను పాఠశాలల్లోనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయం అని అన్నారు.కళ్ళ ముందే ఇంతటి దోపిడీ జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను క్రమబద్ధీకరించడానికి తక్షణమే ఒక బలమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.నిబంధనలు ఉల్లంఘించి స్కూల్ క్యాంపస్‌లలో పుస్తకాలు,యూనిఫామ్‌లు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను,నిబంధనలను పారదర్శకంగా బోర్డులపై ప్రదర్శించేలా చూడాలి.సామాన్యుడికి విద్యను దూరం చేస్తున్న ఇటువంటి వ్యాపార ధోరణిపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి,తనిఖీలు చేపట్టాలని సూచించారు.

# ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు : ఎస్ఎఫ్ఐ కోగిల బాలు.



**ఏటూరునాగారం,జన సముద్రం న్యూస్, జూలై 16.** కొండాయి ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు ఆందోళన వ్యక్తం చేశారు.కొండాయి ఆశ్రమ పాఠశాలలో సుమారు 40--50 మంది విద్యార్థులు చదువుకుంటున్నప్పటికీ, ప్రస్తుతం ఒకే ఒక్క ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నారని , ఉపాధ్యాయుడు అన్ని తరగతులకు బోధన నిర్వహించడం వల్ల విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్య అందడం లేదని, వారి విద్యాభవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నారు.అదేవిధంగా పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్, తరగతి గదుల నిర్వహణ, ప్రహరీ గోడ వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా తగినంతగా లేవని తెలిపారు. ఈ సమస్యల వల్ల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో కొండాయి ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులను తక్షణమే నియమించాలని, అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఏటూరునాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయంలో డీడీ జనార్దన్ కి వినతిపత్రం సమర్పించారు. అధికారులు వెంటనే స్పందించి ఉపాధ్యాయుల కొరతను తీర్చడంతో పాటు పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తేజ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికే సీఎం రేవంత్ పెద్దపీట : కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి





**మహేశ్వరం జనసముద్రం( జూలై 16) రంగారెడ్డి జిల్లా ప్రతినిధి** బాలాపూర్ నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ లో చేరికలు పేద, మధ్య తరగతికి కూడు, గూడు, సంక్షేమం అందించేది ఒక్క ఇందిరమ్మ రాజ్యంలోనేని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి అన్నారు.

తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ సెక్రటరీ ఏల్మేటి అమరేందర్ రెడ్డి, ఎస్సీ డిపార్ట్మెంట్ ఛైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో ఖూ= సమక్షంలో హస్తం పార్టీలో 150 మంది విపక్షాల నాయకులు చేరారు.ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలు సహా రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమానికి ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరేందుకు యువతరం ముందుకొస్తుందని అన్నారు.పాత, కొత్త తేడా లేకుండా పార్టీ బలోపేతం దిశగా నాయకులు అడుగులు వేస్తే తప్పకుండా అవకాశాలు కల్పిస్తామని లక్ష్మారెడ్డి చెప్పారు.గత బీఆర్ఎస్ హయాంలో నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామని మోసం చేసిన విషయాన్ని ఖూ= గుర్తు చేశారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్శిటీని ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసినట్లు కిచ్చెన్నగారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని... సోషల్ మీడియాను సాధనంగా వాడుకోవాలని కె ఎల్ ఆర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా కొత్తగా పార్టీలో బీజేపీ నుంచి రాఘవేందర్, బీఆర్ఎస్ నుంచి దొడ్డి శ్రీకాంత్ సహా వందలాది మంది విపక్షాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ లీడర్లు పాల్గొన్నారు.

# గురుకులాలలో చికెన్ సరఫరా నిలిపివేతపై బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘాల నాయకుల తీవ్ర ఆగ్రహం...

●టెండర్ దారుడిని బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్..



**మిర్యాలగూడ పట్టణం.జులై 16.(జనసముద్రం న్యూస్):** మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఉన్నటువంటి మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ,మైనార్టీ గురుకుల పాఠశాలలు,కళాశాలలలో మరియు కేజీబీవీ తెలంగాణ మోడల్ స్కూల్ లలో జూన్ 30వ తారీకు నుండి ఇప్పటివరకు టెండర్ దారుడు చికెన్ సరఫరా చేయకుండా నిర్లక్ష్యం వహించడం పై బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడ్డారు,తక్షణమే అ టెండర్ ని బ్లాక్ లిస్టులో పెట్టాలని పత్రికా ముఖంగా జిల్లా కలెక్టర్ ని కోరారు,ఇట్టి సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జిడయ్య యాదవ్ మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఉన్నటువంటి సుమారు 33 గురుకుల పాఠశాలలు కస్తూరిబాయ్ స్కూల్ మరియు తెలంగాణ మోడల్ పాఠశాలలలో విద్యార్థులకు గత నెల 30 వ తారీకు నుండి ఇప్పటివరకు సుమారు 17 రోజులపాటు చికెన్ సరఫరా చేయకుండా టెండర్ దారుడు నిర్లక్ష్యం వహించడం వలన విద్యార్థులకు సరైన మెనూ అందడం లేదని విద్యార్థులు చెబుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకవడం ఏమిటని ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కొరకు వేల కోట్లు ఖర్చు పెడుతూ హాస్టల్ లలో విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటుంటే ఇక్కడి టెండర్ దారుడు మాత్రం విద్యార్థులకు చికెన్ సరఫరా చేయకుండా ఉంటున్నప్పటికీ అతనిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు,తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అట్టి టెండర్ దారుడిని బ్లాక్ లిస్టులో పెట్టి అతనిపై చర్యలు తీసుకుని సరైన సమయానికి పౌష్టికాహారం అందే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు,లేని ఎడల పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి నిరసన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ సైదా నాయక్,దళిత సంఘం నాయకులు శ్రీకాంత్,నాగార్జున,శ్రీనివాస్,అజయ్ కుమార్,సైదులు,యాదగిరి,వెంకటేశ్వర్లు,బాబు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాభావంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన


●ఇంద్రనగర్‌లో రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు




**ఎల్కతుర్తి, జూలై 16 (జనసముద్రం)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఇంద్రనగర్ గ్రామంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. రాజ్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.పున్నం చందర్ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఎల్–నీనో ప్రభావంతో తగినంత వర్షపాతం లేకపోవడంతో అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు.కంది, పెసర, మినుము వంటి పప్పుధాన్యాలు, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి నూనెగింజల పంటలు, అలాగే జొన్న, సజ్జ, రాగి వంటి చిరుధాన్యాలు, వివిధ కూరగాయల పంటలను సాగు చేయడం ద్వారా రైతులు మంచి దిగుబడులు సాధించవచ్చని వివరించారు.జూలై నెలాఖరు వరకు కంది, పెసర, మినుము, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆముదం పంటలను విత్తుకోవచ్చని, తక్కువ కాలపరిమితి గల వేరుశనగ రకాలను ఆగస్టు 15 వరకు సాగు చేయవచ్చని తెలిపారు. సజ్జ, రాగి వంటి చిరుధాన్యాల సాగును ఆగస్టు నెలలో ప్రారంభించాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబాల రాజ్‌కుమార్‌తో పాటు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు భాషను మన సంస్కృతిగా భావించి విద్యార్థులకు బోధించాలి,

●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 16, 2026:** తెలుగు భాషను మన సంస్కృతిగా భావించి విద్యార్థులకు బోధించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంచిర్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు భాషా శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ తెలుగు భాషను కేవలం ఒక పాఠ్యాంశంగా కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా భావించి విద్యార్థులకు బోధించాలని తెలుగు భాష ఉపాధ్యాయులకు సూచించారు. శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న వినూత్న బోధనా పద్ధతులను పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థులలో తెలుగు భాషపై ఆసక్తి, అభిరుచిని పెంపొందించాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో ఇతర భాషల ప్రభావం కారణంగా విద్యార్థులకు తెలుగు భాషను సమర్థవంతంగా బోధించడం కొంత సవాలుగా మారిందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు తెలుగు ఉపాధ్యాయులు సృజనాత్మక బోధనా విధానాలను అవలంబించాలని తెలిపారు. ముఖ్యంగా కథలు, కవితలు, పద్యాలు, నాటికలు వంటి సాహిత్య ప్రక్రియలను ఉపయోగించి విద్యార్థులలో భాషా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్సు కో– ఆర్డినేటర్ జంబోజు సత్తయ్య, శిక్షణ కేంద్ర ఇన్‌చార్జి బోనగిరి శ్రీనివాస్, జిల్లా స్థాయి డి.ఆర్.పి.లు, తెలుగు భాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటర్ల సౌకర్యార్థం ఎస్ ఐ ఆర్ 2026 హెల్ప్ డెస్క్ గడువు మరియు సమయం పొడిగింపులి

●భద్రాచల సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట



**జనసముద్రం న్యూస్ జూలై 16 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం** సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ా×= 2026 సహాయ కేంద్రం జూలై 26వ తేదీ వరకు ఆదివారాలతో సహా అన్ని దినములలో కొనసాగుతుందని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.సవరించిన సమయాలు: ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఓటర్లు తమ జుఖీలు, ఇటీవలి ఫోటోలు, ఓటర్ ఐడి, ఆధార్ మరియు జనన ధృవీకరణ పత్రం/ూాజ మెమో/10వ తరగతి మార్క్‌షీట్ లేదా ఓటరు జాబితాలో ఇంకా ఉన్న మరణించిన కుటుంబ సభ్యుల విషయంలో మరణ ధృవీకరణ పత్రం తీసుకుని సహాయ కేంద్రాన్ని సందర్శించవలసిందిగా కోరడమైనది. తద్వారా వారి పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చడానికి వీలుగా ఫారాలు నింపడంలో సహాయం పొందవచ్చునని ఆయన అన్నారు.

# సిసి కెమెరాల సహాయం తో హిట్ అండ్ రన్..(ఆక్సిడెంట్) కేసు ఛేదన,

●హోంగార్డు మృతి కేసులో హిట్ అండ్ రన్‌కు కారణమైన ఆర్టీసీ బస్సు, డ్రైవర్‌ను గుర్తించిన జైపూర్ పోలీసులు,




**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 16:** ఈ నెల 11 వ తేదీన రామగుండం పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న మునిమంద లక్ష్మణ్ గురువారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వస్తుండగా ఇందారం నజీర్ పల్లె పైవంతెన వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తలకు తీవ్రగాయం కావడంతో పరిస్థితి విషమించడంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి హిట్ అండ్ రన్ కేసును జైపూర్ పోలీసులు ఛేదించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు జైపూర్ సీఐ కె. నవీన్ కుమార్, జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్ లు ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి, సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. దర్యాప్తులో ప్రమాదానికి కారణమైన వాహనం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన ూ20ౖ 0012 నంబర్ గల ఆర్టీసీ బస్సుగా, బస్సు డ్రైవర్‌ను బెజ్జూర్‌కు చెందిన జంగిటి రాజేశంగా గుర్తించారు. ఆయన ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు, ప్రమాద సమయంలో బస్సు ఆసిఫాబాద్ నుంచి గోదావరిఖని వైపు ప్రయాణిస్తున్నట్లు,విచారణ లో భాగంగా తన తప్పిదం ను ఒప్పుకొన్నాడు అని దర్యాప్తులో వెల్లడైందని జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్ ఒక ప్రకటన తెలిపారు.

# పుష్కరాల అభివృద్ధి పనులపై దిశా నిర్దేశం

**అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే నాయకర్, ఇన్చార్జి రామరాజు**

నరసాపురం జూలై 16 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్





రాబోయే 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నరసాపురం పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, భక్తుల రాకపోకలకు అవసరమైన ఏర్పాట్లు, పుష్కర ఘాట్ల అభివృద్ధి, పట్టణ సుందరీకరణ తదితర అంశాల పురోగతిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సంబంధిత శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ, రహదారులు ఒ భవనాలు, జలవనరులు, గోదావరి ప్రధాన పనులు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమమే కాకుండా, నరసాపురం పట్టణానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే మహత్తర సందర్భమని పేర్కొన్నారు. అందువల్ల పుష్కరాలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనుల ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని, మంజూరైన పనులను నిర్దేశిత గడువులో, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల అమలులో ఎలాంటి ఆలస్యం, నిర్లక్ష్యం, సమన్వయ లోపం ఉండకూడదని స్పష్టం చేశారు. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు నరసాపురానికి విచ్చేసే అవకాశం ఉన్నందున, వారికి తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, విద్యుత్, వైద్య సదుపాయాలు, విశ్రాంతి కేంద్రాలు, సమాచార సూచికలు, పార్కింగ్ స్థలాలు వంటి అన్ని మౌలిక వసతులు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా ఎస్టీపీల నిర్మాణం, మురుగునీటి శుద్ధి మరియు రీసైక్లింగ్ వ్యవస్థల ఏర్పాటు, ఘాట్ల వద్ద బయో టాయిలెట్ల నిర్మాణం, ప్రధాన రహదారుల అభివృద్ధి, కాలువల ప్రక్షాళన, రిటైనింగ్ వాల్ నిర్మాణం, పుష్కర రేవుల విస్తరణ, ఘాట్ల పటిష్ఠీకరణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, నిరంతరాయ విద్యుత్ సరఫరా వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాయకర్ అధికారులతో కలిసి గోదావరి ప్రాంతం, పుష్కర ఘాట్లు, పట్టణంలోని పలు వార్డులు, ప్రధాన రహదారులు, కాలువల పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బండ్ సుందరీకరణ, ఆక్రమణల తొలగింపు, రేవుల పటిష్ఠీకరణ, భక్తుల రాకపోకలకు అనువుగా మార్గాల విస్తరణ, రాత్రివేళల్లో వెలుతురు సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ వ్యవస్థ బలోపేతం, పరిసర ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. గోదావరి తీర ప్రాంతాన్ని కేవలం పుష్కరాల సమయంలోనే కాకుండా, ఏడాది పొడవునా ఆకర్షణీయంగా, పరిశుభ్రంగా, భక్తులకు అనుకూలంగా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే అమరేశ్వరస్వామి ఆలయం, కొండాలమ్మ ఆలయం సహా పుష్కరాలకు అనుసంధానమైన దేవాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే నాయకర్ ఆలయాల పరిసరాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలు, దర్శన మార్గాలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు, తాగునీటి సదుపాయాలు, క్యూలైన్ల నిర్వహణ, భద్రతా చర్యలు, సమాచార బోర్డుల ఏర్పాటు వంటి అంశాలపై దేవాదాయ శాఖ అధికారులకు సూచనలు చేశారు. పుష్కరాల సమయంలో ఆలయాల వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ అభివృద్ధి పనులు కేవలం పుష్కరాల అవసరాలకే పరిమితం కాకుండా, నరసాపురం ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా ఉండాలని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. రహదారుల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, కాలువల శుభ్రపరిచే పనులు, తీర ప్రాంత రక్షణ, విద్యుత్ మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సౌకర్యాల కల్పన వంటి అంశాల్లో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలోని పనులను సమన్వయంతో, వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని, అవసరమైన చోట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పుష్కరాలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, నరసాపురాన్ని పరిశుభ్రమైన, ఆధునిక సౌకర్యాలతో కూడిన, ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడే ఆదర్శ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని బొమ్మిడి నాయకర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్దిరాజు,ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని ,పాలూరు బాబ్జి ,వాతాడి కనకరాజు గంటా కృష్ణ, కొప్పాడ కృష్ణవేణి,అంబటి అరుణ మరియు జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఉచిత వైద్య శిబిరం,

**మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, రహదారి భద్రతా నిబంధనలు పాటించాలి: రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా,**

**వైద్య సేవలతో పాటు సామాజిక బాధ్యతను చాటిన దేవాపూర్ పోలీసులు**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 17:





రామగుండం పోలీస్ కమిషనరేట్, మంచిర్యాల జోన్, కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా, పోలీసుల సామాజిక బాధ్యతలో భాగంగా మెడిలైఫ్ హాస్పిటల్, సన్‌రైజ్ హాస్పిటల్, మంచిర్యాల వారి సహకారంతో గురువారం దేవాపూర్ పోలీసులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్‌లకు గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.నుదుటిపై తిలకం దిద్ది,తలపాగా చుట్టి,పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం సంప్రదాయ వాయిద్యాలు,గిరిజన సాంస్కృతిక నృత్యాల నడుమ వారిని కార్యక్రమ వేదికకు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా రామగుండం సీ.పీ ,అంబర్ కిషోర్ ఝా, మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో కూడా విద్య,వైద్యం,రవాణా వంటి మౌలిక సదుపాయాలు గణనీయంగా అభివృద్ధి చెందడం ఆనందదాయకమన్నారు.గ్రామాల్లో మంచి పాఠశాలలు ఏర్పాటు కావడంతో పిల్లలు నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలు కూడా మెరుగైన స్థాయిలో విద్యను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు..గ్రామ ప్రజలు ఐక్యంగా ఉంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు మెరుగ్గా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా రాకపోకలు సాగించే పరిస్థితి నెలకొందన్నారు. మహిళా సంఘాలు స్వయం ఉపాధి, రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడం అభివృద్ధికి మంచి సంకేతమని తెలిపారు.ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి, యువతతో పాటు కుటుంబ సభ్యులెవరూ మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మత్తు పదార్థాలు వ్యక్తిని, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తాయని,అందరూ వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని కోరారు.ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారే వాహనాలు నడపాలని,మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని సూచించారు.ఈ సూచనలను ప్రతి ఒక్కరూ పాటిస్తే కుటుంబాలు సురక్షితంగా ఉంటాయని పేర్కొన్నారు.ప్రజల భద్రత, సంక్షేమం కోసం రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎల్లప్పుడూ సేవ చేసేందుకు సిద్ధంగా ఉంటుందని,ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరిస్తూ శాంతియుత, సురక్షిత,అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు.అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలు, గ్రామస్తులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, పల్మనాలజీ (ఊపిరితిత్తుల వైద్యం),గైనకాలజీ (స్త్రీల వైద్యం), ఆర్థోపెడిక్స్ (ఎముకలు,కీళ్ల వైద్యం),జనరల్ సర్జరీ, రేడియాలజీ, ఆప్తాలజీ (కంటి వైద్యం) విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు సేవలందించారు. అలాగే రక్తపోటు (బీపీ),రక్తంలో చక్కెర పరీక్ష (+=బీఎ), ఈసీజీ,పీఎఫ్‌టీ (ఊపిరితిత్తుల పనితీరు పరీక్ష),2డీ ఎకో,అల్ట్రాసౌండ్, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని,నిపుణులైన వైద్యుల ద్వారా తమ ఆరోగ్య సమస్యలకు సలహాలు,చికిత్స పొందాలని సీపీ కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.రమేష్, దేవాపూర్ ఎస్ఐ గంగారం,కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు, మందమర్రి ఎస్ఐ నరేష్, రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్,మెడిలైఫ్ హాస్పిటల్ వైద్యులు డా.కుమారస్వామి, డా.గౌతమ్,డా. సిరిపురం శ్రీనివాస్, డా.అభినయ్,డా. బోస్,డా.స్వాప్నిక, సన్‌రైజ్ హాస్పిటల్స్‌కు చెందిన డా. రాజ్‌కుమార్,స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు,యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యాసంస్థల్లో వివక్షకు చరమగీతం పాడుతాం

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
- **సచివాలయంలో 'రోహిత్ వేముల చట్టం' ముసాయిదాపై క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం**
- **ఆనాటి హామీని నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం.. వివక్ష లేని విద్యా విధానమే మా లక్ష్యం**
- **సమగ్ర ముసాయిదా నివేదికను వెంటనే సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం**
- **సమావేశానికి హాజరైన మంత్రులు (కమిటి సభ్యులు) దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్.**



ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థులపై జరిగే గుర్తింపు ఆధారిత వివక్షకు శాశ్వతంగా అడ్డుకట్ట వేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రోహిత్ వేముల తెలంగాణ (ఉన్నత విద్యలో గుర్తింపు ఆధారిత వివక్ష నివారణ) బిల్లు, 2026 రూపకల్పనపై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ తొలి కీలక సమావేశం గురువారం రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విద్యాసంస్థల్లో వివక్ష లేని ప్రశాంత వాతావరణాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం చట్టాన్ని అత్యంత పటిష్టంగా రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (ఎచ్‌సీయూ)లో జరిగిన రోహిత్ వేముల విషాద ఉదంతం కేవలం తెలంగాణకే కాకుండా దేశం మొత్తాన్ని కలిచివేసిందని ఆయన అన్నారు. ఆనాడు వివక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన పోరాటంలో ప్రస్తుత లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వయంగా యూనివర్సిటీకి వచ్చి సంఘీభావం ప్రకటించారు. ఆనాడు విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ.. నాటి పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఈ యూనివర్సిటీ పూర్వ విద్యార్థిగా నేను ( భట్టి విక్రమార్క),మంత్రి శ్రీధర్ బాబు, క్రియాశీలక నేత పొన్నం ప్రభాకర్ మేమంతా పెద్ద ఎత్తున పోరాడాం. భవిష్యత్తులో దేశంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత విశ్వవిద్యాలయాల్లో ఎటువంటి వివక్ష లేని విద్యా విధానాన్ని, చట్టాన్ని తీసుకువస్తామని ఆనాడు ప్రజలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని మా ప్రభుత్వం ఈ రోజు నెరవేర్చడానికి రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తుందని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో బతకాలని, వివక్ష కారణంగా ఎవరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉండకూడదన్న రాహుల్ గాంధీ ఆకాంక్షలకు అనుగుణంగానే ఈ క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటయిందని ఆయన స్పష్టం చేశారు.

**అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలు**

బిల్లు రూపకల్పన ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బిల్లు డ్రాఫ్టింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని చెప్పారు. కొత్త చట్టానికి సంబంధించిన సమగ్ర విధివిధానాలతో కూడిన ప్రాథమిక ముసాయిదా (డ్రాఫ్ట్) నివేదికను సిద్ధం చేయాల్సిందిగా సంబంధిత శాఖ సెక్రటరీని ఆదేశించారు. కర్ణాటకలో ఇప్పటికే ఇటువంటి చట్టం కోసం జరుగుతున్న ముసాయిదా ప్రయత్నాలను పరిశీలించి, అక్కడి ఉత్తమ పద్ధతులను స్వీకరించాలని సూచించారు. ఈ చట్టం రూపకల్పనలో ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకెళ్తామని, ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపడతామని ప్రకటించారు. వివిధ రాజకీయ పక్షాల నేతలు, ప్రజా సంఘాలు, స్టూడెంట్ అసోసియేషన్ల నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానిస్తున్నామని.. ప్రజల నుంచి వచ్చే స్పందనను బట్టి బిల్లులో తుది మార్పులు ఉంటాయని స్పష్టం చేశారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, క్యాబినెట్ సబ్-కమిటీ ఆమోదం పొందిన అనంతరం ఈ చారిత్రాత్మక బిల్లును త్వరలోనే రాష్ట్ర శాసనసభ (అసెంబ్లీ) ముందుకు తీసుకువస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

**న్యాయపరంగా పటిష్టంగా ఉండాలి:**

ఈ చట్టానికి భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు, సుప్రీంకోర్టు అడ్వకేట్, సామాజిక కార్యకర్త దిశా వాడేకర్‌ను ప్రత్యేక ఆహ్వానితురాలిగా పిలిపించి చర్చించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# సర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**అర్హులైన ప్రతిఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా బీఎల్ఏ లు కృషి చేయాలి**

**బీఎల్ఏ ల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు**



భీమవరం జూలై 16 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతిఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా బీఎల్ఏ లు కృషి చేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) సూచించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో సర్ కార్యక్రమంపై గురువారం బీఎల్ఏ ల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఇంటింటి సర్వేకు వచ్చే బూత్ లెవల్ ఏజెంట్ లకు, అధికారులకు ప్రజలు సరైన వివరాలు అందించి సహకరించాలని, 18 ఏళ్ళు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారి ఓట్లు తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత బీఎల్ఏ లపై ఉందన్నారు. ఎన్నికలు అంటే ఓటర్లు తప్పనిసరి అని, అందుకే 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటు నమోదుకై బీఎల్ఏ లు ఇచ్చిన దరఖాస్తులు పూర్తి చేసి అందచేయాలన్నారు. కార్యక్రమంలో బీఎల్ఏ లు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఇంచార్జి ప్రధానోపా ధ్యాయులు లక్ష్మీనారాయణ.

**జడ్పి హైస్కూల్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులుగా లక్ష్మీనారాయణ.**

జన సముద్రం న్యూస్ , జూలై 16,పుల్లల చెరువు,.



మండలకేంద్రమైన పుల్లల చెరువులోని పిఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులుగా ముద్దా లక్ష్మి నారాయణ నియమితులయ్యారు. అదే పాఠశాలలో ఎస్ ఏ మాథ్స్ ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయునిగా లక్ష్మి నారాయనను జిల్లా విద్యాశాఖ అధికారులు నియమించారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయునిగా లక్ష్మీనారాయణ గురువారం పూర్తి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన ఎం. వెంకట ప్రభుజీ అనారోగ్యంతో సెలవు లో వున్నారు లక్ష్మి నారాయనను ఇంచార్జి ప్రధానోపాధ్యాయులుగా నియమించడం పట్ల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బత్తుల వెంకటలక్ష్మి





తూర్పుగోదావరి/ సీతానగరం/ జూలై 16/ జనసముద్రం న్యూస్

మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన పలువురి కుటుంబ సభ్యులను రాజానగరం ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి గురువారం పరామర్శించారు. వెదుళ్ళపల్లిలో ఇటీవల కన్నుమూసిన తన్నీరు నాగేశ్వరరావు, దార్ల శ్రీనివాస్ ల కుటుంబాలను పరామర్శించారు. అలాగే పురుషోత్తపట్నం - రామచంద్రపురం సొసైటీ చైర్మన్ మందా వెంకటేశ్వరరావు పితృ వియోగం చెందడంతో వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. సీతానగరంలోని మద్దుకూరి వెంకట రామారావు కుమారుడు శేఖర్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మట్ట వెంకటేశ్వరావు, రుద్రం నాగు, పద్మనాభని లక్ష్మి మణికంఠ, దార్ల వీరబ్రహ్మం, వరద వంశీ, కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాస్ 'ఫౌజీ' అప్‌డేట్ వచ్చేసింది.. విడుదల ఎప్పుడంటే!




ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఫౌజీ' ఈ సినిమా కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా టీమ్ వారికి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ చిత్ర విడుదల తేదీ ప్రకటించింది. డిసెంబర్ 3న 'ఫౌజీ' విడుదల కానున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్ పంచుకుంది.'అజ్ఞాతపర్వం ముగిసింది.. ఇక తిరుగుబాటు మొదలైంది..' అంటూ పంచుకున్న ఆ పోస్టర్‌లో '1932 నుంచి మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు' అని రాసి ఉన్న స్టాంప్ ఆకట్టుకుంటోంది. ఇందులో ప్రభాస్ మునుపెన్నడూ చూడని లుక్‌లో కన్పించాడు. యుద్ధంలో ఒంటి నిండా రక్తంతో, తుపాకీపై చేయి పెట్టి కూర్చొని ఉన్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.ప్రస్తుతం దీని షూటింగ్ చివరి దశలో ఉంది. 75 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో మరో మూడు యాక్షన్ ఘట్టాలతో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించాల్సి ఉంది. ఇక ఈ సినిమా నుంచి త్వరలోనే ఓ లిరికల్ సాంగ్‌ను కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. 'సీతారామం' తర్వాత ఫౌజీ కథను రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టిందని గతంలో హను రాఘవపూడి తెలిపారు. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పదేళ్ల తర్వాత నా బెస్ట్ సినిమాల్లో ఇది టాప్‌లో ఉంటుంది: హీరో కిరణ్




హీరో కిరణ్ అబ్బవరం, నటి శ్రీ గౌరీ ప్రియ జంటగా దర్శకుడు సాయి రాజేశ్ నిర్మించిన చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ'. రవి నంబూరి దర్శకుడు. ఈ సినిమాను జులై 24న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇటీవల ప్రకటించింది. విడుదలను పురస్కరించుకుని చిత్రబృందం ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా కిరణ్, శ్రీ గౌరీ ప్రియ సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ కథను గట్టిగా నమ్మానని, పెళ్లైన ప్రతి ఒక్కరికీ ఈ సినిమా కనెక్ట్ అవుతుందని కిరణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. " సినిమా కథ విన్నప్పుడు ఇన్ని రోజులు డేట్స్ ఫిక్స్ చేసుకోవాలి అని నేను ఎప్పుడూ అనుకోలేదు. నేను వేరే సినిమాలు చేస్తున్నప్పటికీ, నా మొదటి ప్రాధాన్యం ఎప్పుడూ 'చెన్నై లవ్ స్టోరీ'కే ఉంది. సినిమాలో నాకు బాగా నచ్చిన విషయం ఏంటంటే.. హీరో ఎప్పుడూ అమ్మాయిని 'మీరు, అండీ' అని ఎంతో మర్యాదగా పిలుస్తాడు. ప్రేమలో ఉన్నప్పుడు కూడా పొరపాటున 'నువ్వు' అని అనడు. సెకండాఫ్‌లో వచ్చే సన్నివేశాలు చూసి పెళ్లైన ప్రతి ఒక్కరూ రిలేట్ అవుతారు. ఈ చిత్రంలో సంభాషణలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. మాస్ సినిమాలు తీసిన నేను ఈ క్లాస్ లవ్ స్టోరీ చేయడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. మొదట్లో అంత ధైర్యం లేదు, కానీ టీమ్ నాకు ఎంతో సపోర్ట్ చేసింది. నా సినీ ప్రయాణం చాలా ఎమోషనల్. నేను ఈ స్థానంలో ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది. థియేటర్లలో ఈ సినిమా చూశాక కచ్చితంగా ఒక 5 సన్నివేశాలను మీరు మళ్లీ మళ్లీ గుర్తుచేసుకుంటారు. పదేళ్ల తర్వాత చూసుకున్నా నా బెస్ట్ సినిమాల్లో ఇది టాప్‌లో ఉంటుంది. మా సినిమా విడుదలకు ఒక రోజు ముందే విజయ్ 'జన నాయగన్' కూడా వస్తోంది. సీఎం విజయ్‌కి ఆల్ ది బెస్ట్. ఆయన ఆఖరి సినిమా కావడంతో అందరూ అటే మొగ్గు చూపుతారు. మా సినిమా డేట్ వేరే రోజు వస్తే బాగుండేదనిపించింది, కానీ ఏం చేయలేము. కథ నచ్చితే ప్రేక్షకులు తప్పకుండా చూస్తారు" అని కిరణ్ అన్నారు. "ఒక ప్రేమకథ అంటే ఇద్దరి మీదా నడవాలి. అబ్బాయికి ఎంత ప్రాధాన్యం ఉందో, అమ్మాయికి కూడా అంతే ఉండాలి. వాళ్లిద్దరి మధ్య ప్రేమ ఎలా చిగురించింది అనేదే ఈ సినిమా కథ. ఇందులో నాది చాలా భిన్నమైన పాత్ర. ఇది ఒక స్వచ్ఛమైన ప్రేమకథ. అసలు ఎలా ప్రేమించాలి? ప్రేమ ఎంత స్వచ్ఛమైనది? అనే విషయాలను ఈ రోజుల్లో మనం మర్చిపోతున్నాం. నా క్యారెక్టర్ వాటన్నింటినీ ప్రేక్షకులకు మళ్లీ గుర్తుచేస్తుంది" అని హీరోయిన్ శ్రీ గౌరీ ప్రియ చెప్పారు.

# ఈఠ వాయిదా?



"తుపాను నాట్యం చేయడం చూడాలనుకుంటే.. 'ఈఠ'ని చూడాల్సిందే" అంటూ ఇటీవలే తన రాబోయే చిత్రాన్ని ప్రకటించింది బాలీవుడ్ కథానాయిక శ్రద్ధా కపూర్. ఆమె ప్రధాన పాత్రలో 'ఛావా' ఫేమ్ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కిస్తున్న చిత్రమే 'ఈఠ'. దీన్ని ఆగస్టు 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ఇప్పటికే వెల్లడించింది చిత్రబృందం. కానీ ఇప్పుడీ సినిమా రాక కోసం సినీప్రియులు మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే. తాజాగా కొన్ని కారణాలతో ఈ చిత్ర విడుదలను వాయిదా వేయాలని నిర్ణయించుకుందట చిత్రబృందం. త్వరలో ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మహారాష్ట్రకి చెందిన ప్రముఖ జానపద కళాకారిణి విఠాబాయి జీవితం ఆధారంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు.

# సినిమా ఖరారైనట్టేనా

చాలా రోజులుగా అల్లు అర్జున్ – బసిల్ జోసెఫ్ కలయికలో సినిమా ప్రచారంలో ఉంది. ఈ ఇద్దరూ కలిసి సినిమా చేస్తున్నారనే సంగతి 'పుష్ప 2' విడుదలైన దగ్గర్నుంచీ వినిపిస్తోంది. మధ్యలో ఒక దఫా కథాచర్చలు కూడా జరిగాయి. కానీ ఆ వెంటనే అల్లు అర్జున్... అట్లీ దర్శకత్వంలో 'రాకా' కోసం రంగంలోకి దిగారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలోనూ మరో సినిమాకి పచ్చజెండా ఊపారు. దాంతో మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్‌తో అల్లు అర్జున్ సినిమా ఉంటుందో లేదో అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే ఇప్పుడు మళ్లీ ఆ కలయికపై చర్చ ఊపందుకుంది. అందుకు కారణం దర్శకుడు బసిల్ జోసెఫ్ ఇన్‌స్టాలో పంచుకున్న ఓ పోస్ట్. అది చూసినప్పట్నుంచి ఈ కలయికలో సినిమా ఖరారైనట్టే అని, త్వరలోనే అందుకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలూ ఉన్నాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐకాన్ అని రాసి ఉన్న టోపీతోపాటు, అల్లు అర్జున్ సినిమాలోని



రింగ... రింగ పాటని ఆ పోస్ట్‌లో పంచుకున్నారు బసిల్ జోసెఫ్. ఆ పోస్ట్‌ని పంచుకున్న వెంటనే ఆయనకు అభినందనలు వెల్లువెత్తాయి. అల్లు అర్జున్ ఐకాన్‌స్టార్‌గా ప్రాచుర్యం పొందిన సంగతి తెలిసిందే. ఆయనతో సినిమా ఖరారు కావడంతోనే దర్శకుడు బసిల్ జోసెఫ్ ఈ పోస్ట్‌ని పంచుకున్నారనేది పరిశ్రమ వర్గాల నమ్మకం. బసిల్ నటుడిగా రాణించడంతోపాటు... మలయాళంలో విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించి ప్రతిభని చాటారు. అందులో 'మిన్నల్ మురళి' సినిమా పాన్ ఇండియా స్థాయిలో ఆదరణ పొందింది. దాంతో అల్లు అర్జున్ – బసిల్ కలయికలో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# నా బంగారు తల్లి.. మూడేళ్లుగా నా వెన్నంటే ఉంది: అఖిల్



మూడేళ్లుగా ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నానని.. తన భార్య జైనబ్ వెన్నంటే ఉండి ధైర్యాన్నిచ్చిందన్నారు నటుడు అఖిల్. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'లెనిన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గుంటూరులో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రబృందానికి కృతజ్ఞతలు చెప్పిన అఖిల్ . తన కుటుంబం గురించి మాట్లాడారు."నేను జైనబ్‌ను ఇంట్లో బంగారు తల్లి అని పిలుస్తాను. మూడేళ్లుగా నేను బాధలో ఉన్నప్పుడు నా పక్కనే ఉంటూ నన్ను ఎంతో సపోర్ట్ చేసింది. నాకు గైడ్‌లా ఉంటూ ధైర్యాన్నిచ్చింది. ఇక, లెనిన్ విడుదలైన అనంతరం జరిగిన ఈవెంట్‌లో నేను నాన్నను హగ్ చేసుకున్నాను. అందులోనే నేను పదేళ్లుగా దాచుకున్న ఎమోషన్స్ అన్నీ బయటకు వచ్చాయి. ఇన్నేళ్లలో నాన్న (Nagarjuna) నన్ను ఒక్కసారి కూడా తిట్టలేదు. నిరుత్సాహపర్చలేదు. నాకు (Akhil Akkineni) సర్వస్వం ఆయనే. ఒక స్నేహితుడిలా ఈ జర్నీలో తోడుగా ఉన్నాడు. 'లెనిన్'ను తన భుజాలపై మోశాడు. అక్కినేని అభిమానులకు మంచి సినిమాను అందించాలనే తపనతో వర్క్ చేశాడు" అని అఖిల్ చెప్పారు.ఇక అభిమానుల గురించి మాట్లాడుతూ.. "ఎన్నో జన్మల పుణ్యం చేస్తే ఇలాంటి అభిమానులు దొరుకుతారు. ఫ్యాన్స్ కోసం అయినా హిట్ కొట్టాలని మా ఆవిడతో ఎప్పుడూ చెప్పేవాడిని. నన్ను నమ్మిన ప్రేక్షక దేవుళ్లందరికీ ఒక్కటే మాట చెబుతున్నాను. నేనేం కాలర్ ఎగరేయను.. విజయం సాధించాం అని గర్వపడను. ఇప్పటి నుంచి నా కొత్త ప్రయాణం మొదలవుతోంది. నేను చేయాలనుకుంటున్న యుద్ధాన్ని ప్రశాంతంగా చేస్తాను" అని అన్నారు.

# నన్ను ఫొటోలు తీయకండి: ఫొటోగ్రాఫర్లపై మౌనీరాయ్ పోస్ట్

బాలీవుడ్ నటి మౌనీరాయ్ ఇటీవల ముంబయిలో ఫొటోగ్రాఫర్లపై అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రెస్టారంట్ నుంచి బయటకు వచ్చి కారు ఎక్కిన తర్వాత కూడా ఆమెను కారు అద్దంలో నుంచి కెమెరామెన్‌లు క్లిక్ చేశారు. దీంతో మౌనీరాయ్ వాళ్లను వారించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు విమర్శలు కురిపించారు. దీనిపై తాజాగా ఆమె వివరణ ఇస్తూ పోస్ట్ పెట్టారు."నాకు ఫొటోగ్రాఫర్లంటే చాలా గౌరవం ఉంది. కానీ, దయచేసి నన్ను ఫొటోలు తీయకండి. నేను చాలా రోజుల నుంచి మిమ్మల్ని పిలవడం లేదు. ఇకపై కూడా పిలవను. నాకోసం ఎప్పుడూ రాకండి. మీపై గౌరవంతోనే ఈ మాటలు చెబుతున్నా" అని నటి పేర్కొన్నారు. అయితే, కొద్దిసేపటికే ఆమె ఈ పోస్ట్‌ను డిలీట్ చేసినప్పటికీ.. ఆ స్క్రీన్‌షాట్‌లు వైరల్ అయ్యాయి. కొందరు ఆమెను ట్రోల్ చేస్తుండగా.. సెలబ్రిటీలకు కూడా వ్యక్తిగత గోప్యత ఉంటుందని మరికొందరు నెటిజన్లు నటికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం మౌనీ రాయ్ 'విశ్వంభర'లో ఓ ప్రత్యేకపాటతో అలరించనున్నారు. ఇందులో చిరు సరసన స్పెషల్ సాంగ్ చేశారు. దీంతో పాటు భండార్కర్ దర్శకత్వంలో రాబోతున్న 'ది వైవ్స్' చిత్రంలో నటిస్తున్నారు.



# రైతు సహకార సంఘాలకు వెంటనే ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించాలి..



**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సహకార సంఘాల ఎన్నికలను రాజ్యాంగబద్ధంగా నిర్వహించకుండా, అడ్డదారుల్లో డైరెక్టర్లు, చైర్మన్, వైస్ చైర్మన్లను నియమించడం తీవ్రంగా ఖండిస్తున్నాను.
ఓడిపోతామనే భయంతో ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోంది. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ తమ సొంత పార్టీ నాయకులకు అధికారాలు కట్టబెట్టడం అధికార దుర్వినియోగానికి పరాకాష్ట.ఎన్నికలు పెట్టి రైతులు తమ నాయకులను తామే ఎన్నుకునే అవకాశం ఇవ్వకుండా, కాంగ్రెస్ నాయకుల నుంచి నామినేషన్ ద్వారా పదవులు కట్టబెట్టడం అసలైన రైతులకు చేస్తున్న అన్యాయం. సహకార రంగాన్ని రాజకీయాలకు అడ్డాగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రైతు సహకార సంఘాలకు వెంటనే ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాను. లేకుంటే భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాము అని బీజేపీ మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కొలిచేలిమి కృష్ణ అన్నారు.

# మాచర్ల పట్టణం లో జరిగిన వెస్టీజ్ మార్కెటింగ్ కంపెనీ మీటింగ్ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, టౌన్, జూలై 16;**
మాచర్ల పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డు లో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో గల కళ్యాణ మండపం నందు ప్రముఖ మార్కెటింగ్ దిగ్గజం వెస్టీజ్ కంపెనీ మీటింగ్ గురువారం జరిగింది. మొదట ఈ కంపెనీ లో జాయిన్ అయ్యి ముందుకు దూసుకుపోతున్నవారు తమ సక్సెస్ విషయాలను పంచుకున్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ది గ్రేట్ వెస్టీజ్ లీడర్ ఎమ్మెస్సార్ సార్ రావటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ సార్ మాట్లాడుతూ.. తాను ఈ వెస్టీజ్ కంపెనీ లో ఎలా రాణించాడో వివరించారు. అలాగే ఈ కంపెనీ లో చేరి ఎలా డెవలప్ కావాలో చాలా చక్కగా వివరించి చెప్పటం జరిగింది. ఈ ది గ్రేట్ లీడర్ ఎమ్మెస్సార్ సార్, శివా సార్, వున్నం వెంకటేశ్వర్లు, పచ్చిపాల నాగరాజు, దివ్యభారతి, కొత్తగా జాయిన్ అయిన వాళ్ళు, కంపెనీ లో కొత్తగా చేరాలని వచ్చిన వారు, సీనియర్ మార్కెటింగ్ లీడర్స్ పాల్గొన్నారు.

# టిడిపి ఆఫీసు నందు జరిగిన ముఖ్య సమావేశం



**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, జూలై 16;**
మాచర్ల టౌన్ లోని బోటి మీద టీడీపీ ఆఫీస్ నందు ప్రతి నెలలో 2వ బుధవారం మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అదేశాల మేరకు ముఖ్య మీటింగ్ జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాచర్ల నియోజకవర్గ పరిశీలకులు తాడిశెట్టి మురళీమోహన్ హాజరయ్యారు. అలాగే యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, టిడిపి మహిళలు, టిడిపి కార్యకర్తలు పాల్గొనటంజరిగిందనివేముల బాలస్వామి తెలియజేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు ముద్దాయిలకు జరిమానా


బి.గోపాల్, దుర్గి ఎస్ఐ.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,దుర్గి, జూలై 16;**
రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా దుర్గి పోలీసులు నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో దుర్గి మండలం, గురజాల పట్టణానికి చెందిన పాదర్తి అనిల్, మాడుగుల గ్రామానికి చెందిన గనిపల్లి రవి కుమార్ అనువారు మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. దుర్గి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి, నిందితుడిని మాచర్ల 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. నాగభూషణ్ ముందు హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయస్థానం నిందితులు ఒక్కరికీ రూ. 10,000/- జరిమానా విధించింది.
ఈ సందర్భంగా దుర్గి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. బి. గోపాల్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమే కాకుండా, ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. వాహనదారులు తమ కుటుంబ సభ్యుల భద్రతతో పాటు ఇతర రహదారి వినియోగదారుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు దుర్గి మండల పరిధిలో నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దేవాదుల కాల్వ ద్వారా తక్షణమే సాగునీరు విడుదల చేయాలి

## జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకులు, రైతుల వినతిపత్రం



**ఎల్కతుర్తి, జూలై 16,(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి, బీమదేవరపల్లి మండలాల రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ధర్మసాగర్ నార్త్ దేవాదుల కాల్వ ద్వారా తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకులు, రైతులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమస్యపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో వెంటనే మాట్లాడి రైతులకు అవసరమైన సాగునీటిని విడుదల చేసే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎల్కతుర్తి, బీమదేవరపల్లి మండలాల్లో పంటలు సాగు చేస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అత్యవసరంగా సాగునీటిని విడుదల చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు గోలి రాజేశ్వర్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ బక్కి, ఎల్కతుర్తి, బీమదేవరపల్లి మండలాల రైతులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్రులు వైభవంగా

## కపాలినీ మాత, భగమాలినీ మాత అలంకరణలో ప్రత్యేక పూజలు



**హనుమకొండ జూలై 16:(జనసముద్రం)**
కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో నిర్వహిస్తున్న శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు గురువారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం 4 గంటలకు నిత్యాహ్నిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం దీక్షా హోమం, చతుస్థానార్చన చేపట్టారు.
అనంతరం తిథిమండల దేవతాయజనంలో భాగంగా అమ్మవారి షడ్బేరాలలో జ్ఞానశక్తి స్వరూపిణిగా కపాలినీ మాత, క్రియాశక్తి స్వరూపిణిగా భగమాలినీ మాతలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
కపాలినీ మాత సృష్టిని అసుర శక్తుల విధ్వంసం నుంచి రక్షించే దైవ స్వరూపమని, పైశాచిక శక్తులను సంహరించి దైవీ శక్తుల విజయానికి ప్రతీకగా రాక్షసుల కపాలాలను మాలగా ధరించిన రూపంలో కొలుస్తారని ఆలయ వేదపండితులు వివరించారు.అలాగే భగమాలినీ మాతను బ్రాహ్మీ శక్తిగా భావిస్తారని, ఆమెను ఉపాసించడం ద్వారా సత్సంతానం, సౌభాగ్యాలు కలుగుతాయని తెలిపారు.విదియ తిథికి అధిదేవత అయిన బ్రహ్మకు ప్రత్యేక ఉపాసన, బ్రహ్మ యజ్ఞం కూడా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు వెల్లడించారు.ఈ కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత పర్యవేక్షణలో భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.

# టీడీపీ పార్టీ ఆఫీసులో జరిగిన ముఖ్య సమావేశం






**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, జులై 16;**
మాచర్ల టౌన్ లో అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో ప్రతి నెల 2వ బుధవారం లో భాగంగా మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అదేశాల మేరకు ముఖ్య మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా పలు వార్డులో నెలకొన్న సమస్యల ఆర్జీలు స్వీకరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాచెర్ల నియోజకవర్గ పరిశీలకులుగా తాటిశెట్టి మురళీమోహన్ హాజరు కాగా, క్లస్టర్ 3 మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొమెర అనంత రాములు, టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, మద్దిగపు చిన్న వెంకట్రామి రెడ్డి, కంభంపాటి అనిల్ కుమార్, వజ్రం నాయక్, మాచర్ల వాసు, గర్నె శ్రీను, పోలూరి నరిసింహారావు, క్లస్టర్-4 ఇన్‌చార్జ్ ఎస్కే. అన్వర్, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, టిడిపి మహిళలు, టిడిపి కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

# పల్లె వీక్షణ అర్జీలకు 30 రోజుల్లో పరిష్కారం

- **ప్రతి సమస్య పరిష్కారమే పల్లె వీక్షణ లక్ష్యం**
- **జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**
- **పులికల్లులో కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటన**
- **గ్రామస్తుల సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపిన కలెక్టర్, ఎమ్మెల్యే**







**నెల్లూరు, జూలై 16: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
జిల్లాలో వినూత్నంగా నిర్వహిస్తున్న "పల్లె వీక్షణ" కార్యక్రమంలో ప్రజలు అందజేస్తున్న అర్జీలను 30 రోజుల్లో పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.
గురువారం పొదలకూరు మండలం పులికల్లు గ్రామంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ పల్లె వీక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.
తొలుత ఎమ్మెల్యేతో కలిసి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్, పులికల్లు గ్రామ సమీపంలో చేపడుతున్న వీబీజీరాంజీ ఉపాధి హామీ పనులను పరిశీలించి పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో మమేకమై వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. తాగునీటి నాణ్యతను పరిశీలించి, గ్రామంలో మినీ గోకులాన్ని ప్రారంభించారు.

**గ్రామస్తులతో ముఖాముఖి,అర్జీల స్వీకరణ**
అనంతరం జిల్లాస్థాయి అధికారులతో కలిసి గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన కలెక్టర్, ఎమ్మెల్యే ప్రజల నుంచి పలు అర్జీలు స్వీకరించారు. అందిన ప్రతి అర్జీని వెంటనే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు వివరించిన సమస్యలను క్షుణ్ణంగా ఆలకించి, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు.

**గ్రామ సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం**
పర్యటన సందర్భంగా గ్రామస్తులు ప్రస్తావించిన అనేక సమస్యలకు కలెక్టర్, ఎమ్మెల్యే వెంటనే పరిష్కారం చూపించారు. గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ మంజూరు చేయాలని కోరగా వెంటనే ఆమోదించారు. విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సు సమయాన్ని అరగంట ముందుకు మార్చాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
పశువుల సంరక్షణ కోసం మినీ గోకులాలు మంజూరు చేయాలని పాడి రైతులు కోరగా వెంటనే 10 గోకులాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. గ్రామానికి ప్రతి వారం 104 వైద్య సేవలు అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. గ్రామంలో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.
తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్ గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించడంపై గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రతి సమస్య పరిష్కారమే పల్లె వీక్షణ లక్ష్యం**
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూప్రతి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నూటికి నూరు శాతం సమర్థవంతంగా అమలవుతున్నాయా? అర్హులందరికీ అందుతున్నాయా? అనే విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించడమే "పల్లె వీక్షణ" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రజల సంతృప్తి స్థాయిని తెలుసుకుని, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.
పల్లె వీక్షణలో అందిన ప్రతి అర్జీని ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, నెల రోజుల్లో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పులికల్లు గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలు సంతృప్తికరంగా ఉందన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనితీరు, వీబీజీరాంజీ పనుల పురోగతి ప్రశంసనీయంగా ఉన్నాయని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రం పనితీరు కూడా ఎంతో బాగుందని, చిన్నారుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విద్యా కిట్లు అందిస్తోందన్నారు.
జిల్లాలో 700 పైగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఉండగా ఆరు నెలల క్రితం వరకు కూడా కేవలం 100 కంటే తక్కువ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు మాత్రమే పనిచేస్తుండగా, ప్రస్తుతం 240కు పైగా కేంద్రాలు వినియోగంలోకి రావడం అభినందనీయమని పేర్కొంటూ జిల్లా పంచాయతీ అధికారి వసుమతిని ప్రత్యేకంగా అభినందించారు. త్వరలోనే అన్ని కేంద్రాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు.
ప్రతి గ్రామంలోని సమస్యలు కార్యాలయాలకు చేరుకోవడంలో కొంత జాప్యం జరుగుతుందని, కానీ క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలిసి వెంటనే పరిష్కారం చూపే అవకాశం ఉంటుందని చెప్పారు. పులికల్లు గ్రామంలో గుర్తించిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం ఇందుకు నిదర్శనమన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో పల్లె వీక్షణ నిర్వహించినప్పుడు పరిధిలోని అన్ని గ్రామాల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని కలెక్టర్ వివరించారు.

**ప్రజల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ప్రత్యేక చొరవ అభినందనీయం**
సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో ప్రారంభించిన పల్లె వీక్షణ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తుండటం అభినందనీయమన్నారు.
గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ-సర్వే కారణంగా నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో సమస్యలు తలెత్తాయని, వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు న్యాయం చేస్తున్నామని తెలిపారు.
కందులేరు జలాశయం మరమ్మతులకు నిధులు మంజూరు చేయడంతో పాటు చెక్‌డ్యామ్‌ల మరమ్మతులకు కూడా నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే సర్వేపల్లి జోసఫ్‌పేట, అంకుపల్లి మెయిన్ స్కూల్‌ల మార్పిడి అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.
అనంతరం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఉన్నతి పథకం ద్వారా లబ్ధిదారులకు రుణాలు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కేశవర్ధన్ రెడ్డి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, ఆర్డీఓ అనూష, డీపీఓ వసుమతి, డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి, ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ ఎస్ఈలు కోటేశ్వరరావు, రాఘవేంద్రన్, పశుసంవర్ధక శాఖ జేడీ రమేష్ నాయక్, జడ్పీ డిప్యూటీ సీఈవో బ్రహ్మయ్య, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## చిన వెంకన్నకు 100 గ్రాముల బంగారు హారం బహుకరణ.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి తణుకు కు చెందిన భక్త కుటుంబం గురువారం భారీ కానుకను సమర్పించారు. 100 గ్రాముల బరువు సుమారు వీటి విలువ రూ. 13 లక్షలు, పచ్చ రాళ్లతో కూడిన లక్ష్మీదేవి బంగారు హారాన్ని స్వామివారికి బహుకరించారు. ఈ కానుకను ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, ఆలయ ప్రధాన అర్చకులు స్వీకరించారు. అనంతరం ఆలయ అధికారులు దాతలను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనం అందజేశారు.

## మీ భద్రతమీ భవిష్యత్ మీ చేతుల్లోనే

## -కేజీబీవీ విద్యార్థినులకు కొయ్యూరు సీఐ అవగాహన



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్. తేది జూలై 16**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థినులకు భద్రత, సైబర్ నేరాల నివారణ, బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని సీఐ సూచించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా వెంటనే కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సోషల్ మీడియాలో అపరిచితులను నమ్మవద్దని, వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్లు పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండి అవసరమైతే 1930 హెల్ప్‌లైన్‌ను వినియోగించాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, ప్రతి బాలిక చదువుతో స్వయం సమృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## క్రెడిట్ అవుట్ రిచ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..!

## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, జూలై 16;**
పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కోడెల శివప్రసాదరావు క్రీడా మైదానంలో నిర్వహించే క్రెడిట్ అవుట్ రిచ్ కార్యక్రమానికి ప్రజలు తరలివచ్చి, విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.., వెనుకబడిన పల్నాడుకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా రూ. 1500 నుంచి 2000 కోట్లకు పైగా బ్యాంకు రుణాలను అందించేందుకు శుక్రవారం నిర్వహించే భారీ రుణ మేళా కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని చెప్పారు. మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రాధాన్యత ఇస్తుందో ఈ రుణమేళానే నిదర్శనం అని ఆయన చెప్పారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ రుణమేళాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.




## గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**- కాకొల్లువారిపల్లెలో రోడ్డు ప్రారంభోత్సవంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**- స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని పిలుపు**








**నెల్లూరు, జులై 16, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి, ఉపాధి అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు భారీ పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించిందని నెల్లూరు ఎంపీ శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.
గురువారం వరికుంటపాడు మండలం కాకొల్లువారిపల్లెలో రూ.1.67 కోట్ల వ్యయంతో నిర్మించిన రోడ్డు ప్రారంభోత్సవంలో ఎంపీ మాట్లాడారు. గ్రామీణాభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అయితే అభివృద్ధి అంటే కేవలం రోడ్లు నిర్మించడం మాత్రమే కాదని, విద్య, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి వంటి అన్ని రంగాల్లో ప్రగతి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.
దుత్తలూరు ప్రాంతంలో డిఫెన్స్ అమ్మునిషన్ క్లస్టర్‌లో భాగంగా సుమారు రూ.2,245 కోట్ల పెట్టుబడులతో ఐదు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు. భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోందన్నారు. ఏడాదిలోపే పరిశ్రమల నిర్మాణ పనులు ప్రారంభమై స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ఎలాంటి విభేదాలు ఉన్నా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, అవసరమైతే స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంతో పాటు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన. ప్రజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఢిల్లీ పర్యటనల్లో సైతం రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర మంత్రులతో గంటల తరబడి సమావేశాలు నిర్వహిస్తూ నిధులు, ప్రాజెక్టులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని ఎంపీ కొనియాడారు.
ఇటీవల రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన శ్రీ భాష్యం రామకృష్ణ గారికి కాకొల్లువారిపల్లెలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ గారు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, ప్రజా జీవితంలో మరింత ఉన్నత సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్, తెలుగు దేశం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.
అమ్మవారి దర్శనం నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నర్రవాడలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి దేవస్థానాన్ని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ఎంపీ కి స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం అమ్మవారితీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.

## మాలపాడు గ్రామ ఎస్సీ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని రూబెన్ విజ్ఞప్తి









**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, బొల్లాపల్లి మండలం, జూలై 16;**
పలనాడు జిల్లా బొల్లాపల్లి మండలంలోని మాలపాడు గ్రామ ఎస్సీ కాలనీని గురువారం ఉదయం 10.30ని.లకు ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ సందర్శించడం జరిగింది. కాలనీవాసులు మంచినీటి సమస్యతో చాలా ఇబ్బంది పడుతున్నారు. కాలనీలో రెండు బోరు బావులు ఉండగా ఒకటి మాత్రమే పని చేస్తుంది. దాదాపుగా 40 కుటుంబాలకు ఒక బోరు బావి మాత్రమే ఉండడం వల్ల నీటి కొరత తీవ్రంగా ఉంది. అలాగే ఎస్సీ కాలనీలో నాలుగు వీధులు ఉన్నాయి. కానీ వీధులలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం కారణంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకరి ఇంటిమురుగు నీరు మరొకరి ఇంటి ముందుకు వచ్చి ఆగిపోవడంతో పక్కింటి వారికి సమస్యగా మారి గొడవలకు దారి తీస్తుంది. అలాగే కాలనీలో వీధిలైట్లు కూడా వెలగడం లేదు. కోతులు స్వైర విహారం చేస్తున్నాయి.
ఏ విధంగా ఆలోచించినా ఏవో చిన్న చిన్న గదులతో పక్కా ఇల్లు నిర్మించుకున్నారనే అన్న ఆనందం తప్ప చెప్పుకోదగ్గ విషయాలు ఏమీ లేవు. పిల్లలు చదువు పూర్తి చేసుకొని కుటుంబాన్ని వదిలి బయటకు వెళ్లలేక ఇంటి వద్దనే ఉంటున్నారు
.ఇంకా విడ్డూరమేమిటంటే స్మశానం ప్రక్కనే ఎస్సీ విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల నిర్మించారు. పాఠశాల ప్రక్కనే చితికి నిప్పంటించే పద్ధతినసరించి అంత్యక్రియలు జరిపేటప్పుడు ఆ క్రియలను పిల్లలు కళ్ళారా చూడడం, అక్కడ నుండి పొగ పాఠశాల మీదికి వస్తుంటే పిల్లలు భయభ్రాంతులకు గురి కావడం జరుగుతుందని కాలనీవాసులు ఆపుతున్నారు. భయంతో అనారోగ్యానికి గురి కావడం లాంటి సంఘటనలు జరిగాయని గ్రామస్తులు చెబుతున్నారు. స్మశానంలో పాఠశాల నిర్మాణం జరగటం అత్యంత దారుణం. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలను స్మశాన నుండి దూరంగా ఏర్పాటు చేయాలని విద్యాశాఖా అధికారులను ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున కోరుచున్నారు.
ఈ విషయంలో తీవ్రంగా ఆలోచించి మాలపాడు గ్రామ ఎస్సీ కాలనీవాసుల సమస్యలనన్నింటిని పరిష్కరించవలసిందిగా ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## డ్రైనేజీ వైఫల్యంతో రోడ్డంతా మురుగు.. దుర్వాసనతో అవస్థలు

## బాలారం ఏకలవ్య పాఠశాల మురుగు నీటితో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 16**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం బాలారం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నుంచి మురుగు నీరు ప్రధాన రహదారిపైకి ప్రవహిస్తుండటంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఆ మార్గంలో నిత్యం ప్రయాణించే ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు, సమీపంలో నివసించే కుటుంబాలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. స్థానిక గ్రామస్తుల కథనం ప్రకారం పాఠశాలకు సంబంధించిన డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీటిని సమీపంలోని కాలువకు మళ్లించకుండా నేరుగా రహదారిపైకి వదిలేస్తున్నారు. ఫలితంగా రోడ్డుపై మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వ్యాపిస్తోంది. ఈ మార్గంలో వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, మురుగు నీటితో దోమలు, ఈగలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం కూడా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిపై మురుగు నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటమే కాకుండా పాఠశాల పరిసరాల పరిశుభ్రత కూడా దెబ్బతింటోందని పేర్కొన్నారు.
ఈ సమస్యను సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా ఏర్పాటు చేసి మురుగు నీటిని కాలువకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజా!ఆ రోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కేజీబీ తాజంగిలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం నిర్వహణ.






**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 16**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలోని కేజీబీ తాజంగి పాఠశాలలో బుధవారం ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం (వరల్డ్ యూత్ స్కిల్స్ డే)ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. పద్మ అధ్యక్షతన వృత్తి విద్య అధ్యాపకురాలు ఎం. నీలిమ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించారు.
అనంతరం ప్రధానోపాధ్యాయురాలు కే. పద్మ మాట్లాడుతూ, విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదల వారి భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. వృత్తి విద్య ద్వారా ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు స్వయం ఉపాధికి కూడా విస్తృత అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.
పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.

## గిడ్డి ఈశ్వరిపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

### రాజకీయ దురుద్దేశంతోనే అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపణ–టీడీపీ మహిళా విభాగం



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూలై 16**

అల్లూరి జిల్లా కొయ్యూరు తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇంచార్జి గిడ్డి ఈశ్వరిపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని టీడీపీ మహిళా విభాగ నేతలు డిమాండ్ చేశారు. రాజ కీయ దురుద్దేశ్యం తో కొందరు నేతలు తెర వెనుక నుంచి కాకూరి లోవదేవి, కాకూరి సుధారాణిల ద్వారా అసత్య ప్రచారం చేయిస్తున్నారని వారు ఆరోపించారు.కాకూరి లోవదేవి గతంలో 2012లో అప్పటి ప్రభుత్వం నిర్వహించిన విచారణ అనంతరం విధుల నుంచి తొలగించబడిన విషయం వాస్తవమని, ఆ ఘటనకు గిడ్డి ఈశ్వరికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. 2024లో ఆమె మళ్లీ పోస్టింగ్ ఆర్డర్ ఎలా పొందారనే అంశంపై అప్పట్లోనే ఫిర్యాదులు వచ్చిన విషయం కూడా గుర్తు చేశారు. విచారణ అనంతరం ప్రభుత్వం ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు.కాకూరి సుధారాణి విషయంలోనూ ప్రభుత్వ నిబంధనల మేరకే చర్యలు తీసుకున్నారని,

అందులో గిడ్డి ఈశ్వరి ప్రమేయం లేదని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్దేశిత పనిదినాల లక్ష్యాన్ని చేరుకోకపోతే ప్రభుత్వం నిబంధనల ప్రకారమే రెన్యూవల్ నిలిపివేస్తుందని, ఇది పూర్తిగా పరిపాలనా ప్రక్రియలో భాగమని వివరించారు.ఈ వాస్తవాలను పక్కనబెట్టి కొందరు రాజకీయ నాయకులు వ్యక్తిగత కక్షతో గిడ్డి ఈశ్వరిపై అసత్య ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి నిరాధార ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## పర్యావరణ సమతుల్యతకు పచ్చదనం దోహదం..!

### టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి





**జనసముద్రంన్యూస్, రెంటచింతల, జూలై 16:**

పర్యావరణ సమతుల్యతకు పచ్చదనం ఎంతోగానో దోహదం చేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ రెడ్డి చెప్పారు. గురువారం మండల పరిధిలోని పాలువాయి గేట్,మంచికల్లులో పర్యటించిన ఆయన.., రూ.1 కోటి 80 లక్షలతో నూతనంగా నిర్మించిన మంచికల్లు తారు రోడ్డును పరిశీలించారు. అనంతరం రోడ్డుకు ఇరువైపులా గ్రామస్తులతో కలిసి మొక్కలను నాటారు. మొక్కల పరిరక్షణ బాధ్యతను కూటమి పార్టీల నాయకులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గోగుల వెంకటరామిరెడ్డి, గోగుల లక్ష్మారెడ్డి, పున్నారెడ్డి,చొట్ట సుబ్బారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ:**

పాలువాయి గేట్ లో టీడీపీ కార్యకర్త సంకా అంజి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా.., ఆయన దశ దిన కర్మ కార్యక్రమంలో జూలకంటి గౌతమ్ పాల్గొన్నారు. ముందుగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమర్శించారు.

## పర్యావరణ సమతుల్యతకు పచ్చదనం దోహదం చేస్తుంది : నవులూరి

**జనసముద్రంన్యూస్, రెంటచింతల, జూలై 16:**

పర్యావరణ సమతుల్యతకు పచ్చదనం ఎంతోగానో దోహదం చేస్తోందని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు. మొక్కలు ఎక్కువగా పెంచడం వల్ల వర్షాలు కూడా పడతాయని, వాతావరణం కలుషితం కాదని పేర్కొన్నారు. మొక్కలు ఉన్న చోట పచ్చదనం వెల్లివిరుస్తుంది. తద్వారా జీవరాశులు వృద్ధి చెందుతాయని శివారెడ్డి తెలిపారు. మొక్కలే జీవకోటికి ప్రాణాధారమని అన్నారు.



నవులూరి శివారెడ్డి,
ఏపీ అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

## మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలపై కుట్రలు ఆపాలి

### PPP విధానాన్ని వెంటనే రద్దు చేయాలి!



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూలై 16:-**

ప్రభుత్వ డబ్బులతో నిర్మించిన మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలను, ప్రభుత్వ ఆసుపత్రిని విడదీసి పీపీపీ విధానంలో ప్రైవేటు చేతుల్లోకి అప్పగించే కుట్రను AISF తీవ్రంగా ఖండిస్తోంది.

ప్రభుత్వ ఆసుపత్రిని, ప్రభుత్వ మెడికల్ కళాశాలను అనుసంధానంగానే నిర్వహించాలి. వైద్య విద్య, ప్రజా వైద్యం రెండూ ప్రజల హక్కులు. వాటిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే హక్కు ప్రభుత్వానికి లేదు.

జీవో నెం. 107, 108లను వెంటనే రద్దు చేయాలి. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించే అవకాశాలను దెబ్బతీసే ప్రతి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కార్పొరేట్ వ్యాపార కేంద్రాలుగా మార్చే ప్రయత్నాలను సహించేది లేదు.

విద్యను, వైద్యాన్ని ప్రైవేటీకరిస్తూ ప్రజా ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి.

ఈ నెల 18న మదనపల్లికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి AISF స్పష్టమైన హెచ్చరిక.

మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలపై తీసుకున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోకపోతే, పీపీపీ విధానాన్ని రద్దు చేయకపోతే, జీవో నెం. 107, 108లనుఉపసంహరించుకోకపోతే,ప్రభుత్వ ఆసుపత్రివైద్య కళాశాలను అనుసంధానంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించకపోతే, AISF ఆధ్వర్యంలో ఈ నెల 18 తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారీ పర్యటనను ప్రజాస్వామ్యబద్ధంగా అడ్డుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

## ఆగస్టు 27న తిరుపతిలో సీనియర్ జర్నలిస్టులకు 'ప్రజా కళావేదిక' ఘన సన్మానం!

**- 30 ఏళ్ల సేవలకుగానూ ఐదుగురికి 'జీవన సాఫల్య పురస్కారం'**

**- సాహిత్యం, వైద్య, వివిధ కళా రంగాల ప్రముఖులకూ సత్కారం.**

**- ఆగస్టు 22లోపు బయోడేటాలు పంపాలని చైర్మన్ అరవ జయపాల్ పిలుపు.**

**నెల్లూరు, జులై 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో రాబోయే ఆగస్టు 27న తిరుపతి జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులు, ఎడిటర్లు, ఫొటో మరియు వీడియో కెమెరామెన్‌లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్, కవి, జర్నలిస్ట్ అరవ జయపాల్ తెలిపారు. ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ప్రజా కళావేదిక మహిళా అధ్యక్షురాలు రాళ్లపల్లి రజని కూడా పాల్గొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే పత్రికా రంగానికి చెందిన వారి సీనియారిటీ ఆధారంగాఈ పురస్కారాలను అందజేయనున్నారు. మీడియా అక్రిడిటేషన్‌తో 25 సంవత్సరాల సేవలు పూర్తి చేసుకున్న జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు, వీడియో కెమెరామెన్లు, ఎడిటర్లు ఈ సన్మానానికి అర్హులు.30 సంవత్సరాలకు పైగా మీడియా రంగంలో సేవలందించి, ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఐదుగురు ప్రముఖ సీనియర్ జర్నలిస్టులను ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచి 'జీవన సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు. ఈసారి ప్రజా కళావేదిక మరో ప్రత్యేకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జర్నలిస్టులతో పాటు సాహిత్యం, నృత్యం, మినిక్రీ, వైద్య వృత్తి, నాటక రంగం, మరియు జానపద కళలు తదితర రంగాల్లో విశేష సేవలందించిన మరో 25 మంది ప్రముఖులను కూడా ఈ వేదికపై ప్రత్యేకంగా సన్మానించనున్నారు.

**ఆగస్టు 22లోపు దరఖాస్తు చేయండి**

ఈ పురస్కారాలకు అర్హులైన వారు తమ పూర్తి బయోడేటాను ఆగస్టు 22వ తేదీ లోపు 9885460041 మొబైల్ నంబర్‌కు పంపాలని కమిటీ కోరింది. వచ్చిన వివరాలను పరిశీలించిన అనంతరం, కమిటీ నిర్ణయం మేరకు ఎంపికైన వారికి సమాచారం అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## బాక్సైట్ బహిరంగ సభ కర పత్రం విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 16**

**అల్లూరి జిల్లా చింత పల్లి 50సంవత్సరాలనుండి**



1/ 70 చట్టం ఉల్లంఘనాలు జరుగుతూనే ఉన్నాయి, అప్పట్నుంచి ఉన్న అధికారులందరి పైన క్రిమినల్ కేసులు పెట్టాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు, గురువారం సిపిఎం పార్టీ కార్యకర్తలతో కలిసి ఈనెల 18న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మండలం జరిల బాక్సైట్ ప్రభావిత ప్రాంతాల గిరిజనులతో సభకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు, అనంతరం మాట్లాడిన చిన్నయ్య పడాల్, గత 50 సంవత్సరాల నుంచి గిరిజన ప్రాంతంలో అదెచ్చగా భూ బదలాయింపు 1/70 చట్టం ఉల్లంఘన జరుగుతూనే ఉన్నాయని అన్నారు, చట్టం ప్రకారం గిరిజన ప్రాంతంలో గిరిజన నేతరుడు వ్యాపారం నిమిత్తం ఈ ప్రాంతానికి వలస వస్తే అద్దెకి తీసుకొని ఉండాలి లేదా ప్రభుత్వ భూమిలో కట్టుకుంటే వ్యాపారం అనంతరం మళ్లీ తిరిగి ప్రభుత్వానికి అప్పజెప్పి వెళ్ళిపోవాలి అంతేకానీ గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని స్థలం కొనుగోలు చేసి స్థిర నివాసం కట్టుకునే అవకాశం లేదని చట్టం చెపుతున్నప్పటికీ బహుళ అంతస్థులు కడుతున్నారని ఎవరు పర్మిషన్ ఇచ్చారనిమండిపడ్డారు, గిరిజన ప్రాంతంలో కార్యదర్శి వీఆర్వో లేదా తాసిల్దార్, పట్టణ ప్రాంతంలో మున్సిపల్ అధికారుల దగ్గర( ఎన్ ఓ సి ) నో అభ్యక్షన్ సర్టిఫికెట్ తీసుకొని ఇల్లు కట్టుకోవలసి ఉన్నప్పటికీ గిరిజన ప్రాంతంలో అవేమి పట్టించుకోకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయని పట్టించుకోవలసిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని ఇప్పుడే కాదు గత 50 సంవత్సరాల నుంచి జరుగుతుందని అన్నారు, చట్టం ప్రకారం గిరిజన నేతరుడు ఇసుక ఇటుకతో ఇల్లు కట్టకూడదని చట్టాల్లోఉన్నప్పటికీఅధికారులుపట్టించుకోకపోవడం తో దర్జాగా కట్టేస్తున్నారని అన్నారు,

ఇల్లు కట్టుకున్నాక కరెంటు మీటర్ ఇంటి పన్ను ఆధార్ కార్డు రేషన్ కార్డు ఓటు హక్కు అన్ని కలిగిన తర్వాత ఇది నాది అనకపోతే ఎవరిది అంటారని అన్నారు, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం

జిల్లాభద్రాచలం గిరిజన ప్రాంతంలో 100కి 80% మంది గిరిజన నేత రులు నివాసం ఉంటున్నారని ఇల్లులతోపాటు భూములు కూడా కొనుగోలు చేశారని ఆ భూములు తమ పేర్ల మీద మార్చుకోవడం కోసం చట్టాన్ని సవరించాలని చెప్పి కోర్టుకు వెళ్లారని గుర్తు చేశారు, అందుకే 50 సంవత్సరాల నుంచి ఉన్న అధికారులు అందరిపైనా క్రిమినల్ లేదా అట్రాసిటీ కేసులు పెట్టి గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలని పాలక ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, పేరుకే గిరిజన చట్టాలు ఉన్నాయని ఆ చట్టాలు అమలు చేయాలని చెప్పి పోరాటం చేస్తుంటే ఉక్కు పాదంతో ప్రభుత్వాలు అలసివేస్తున్నాయని ప్రభుత్వ విధానాలే ఈ వలసలకి కారణమైందని అన్నారు, పంచాయతీరాజ్ ఎస్టెన్షన్ షెడ్యూల్ ఏరియా (పేసా ) గ్రామ సభలకు ఉన్న అధికారాలన్నీ ఏ ఒక్కటి అమలు చేయలేదని ఐటీడీఏలో పేసా కమిటీ సభ్యులకి ఒక రోజు సమావేశపరిచి ఏం తెలియజేశారు తెలియదని మండిపడ్డారు, అధికారులకే జరిగిన చట్టాలు హక్కుల పైన స్పష్టత లేదని ఆరోపించారు, బహుళ అంతస్థులు నిర్మించుకొని విశాలమైనటువంటి పెద్దపెద్ద బళ్ళు కొనుగోలు చేసి ఉన్నటువంటి గిరిజన నేతరుపైన ఏసీబీ విచారణ నిర్వహిస్తే ఆదాయం సంపద ఎక్కడి నుంచి వస్తుందో తెలిసిపోతుందని అధికారులకు కోరారు, ఈనెల 18న జీకే వీధి మండలం జర్రిల పంచాయతీ అసశీపల్లి మిట్టల పనుకు కొండపైన జరిగే బాక్సైట్ ప్రభావిత ప్రాంతాల గిరిజనుల సభను జయప్రదం చేయాలని ప్రభావిత ప్రాంతాలకు గిరిజనులను కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జికే విధి మండల నాయకులు, కోర్ర బాలయ్య, బాబురావు, బాక్సైట్ ప్రభావిత ప్రాంతాల కన్వీనర్ కోరాబు బోడయ్యపడాల్, గొల్లూరి రాంబాబు పాల్గొన్నారు.



## ఆరోగ్యం బాగాలేక పోతే పోలీసులను పిలుస్తారా..!

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి



**- ఏడుకొండలు మృతి పై ఎస్పీ చెబుతున్న మాటలు అవాస్తవాలు.**

**- ఏడుకొండల మృతిని రాజకీయాలకు వాడుకుంటున్నారు అతనికి న్యాయం చెయ్యరా!**

**- ఏడుకొండలు మృతి పై జ్యూడిషియల్ ఎంక్వయిరీ కి డిమాండ్**

**- ఏడుకొండల కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, ఎక్స్ గ్రేషియా అందించాలి.**

**నెల్లూరు, జులై 16, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా మనుబోలు పోలీసుల చిత్రహింసలకు మృతి చెందిన ఏడుకొండలు కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పిన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడు తూ తూ జిల్లా ఎస్పీ స్టేట్మెంట్ చూస్తే ఆశ్చర్యం వేసింది.జిల్లా అధికారిగా ఉన్న ఎస్పీ అవస్తవాలు మాట్లాడితే ప్రజలకు పోలీస్ వ్యవస్థ పై ఉన్న నమ్మకం సన్నగిల్లుతుంది. ఏడుకొండలు మృతికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అడుగుతుంటే, ఎస్పీ కేసును తప్పుద్రోవ పట్టిస్తున్నారు. ఏడుకొండల మృతిలో పోలీసుల తప్పు లేకపోతే,రాత్రికి రాత్రి అక్కంపేట గ్రామానికి చెందిన రియాజ్ తో బేరసారాలు మాట్లాడుకొని స్టేట్మెంట్లు ఎందుకు మార్చారు. బంగారం దొంగతనం కేసులో పోలీసులు ఏడుకొండలతో పాటు, మరో ఇద్దరిని పోలీస్ స్టేషన్ తీసుకుని వెళ్లి రాత్రంతా చిత్రహింసలకు గురిచేశారు. బంగారం రికవరీ చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చి, పోలీసులే ముగ్గురిని ఇంటి వద్ద దించి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం రావాలని

పోలీసులు హుకుం జారీ చేయడంతో అక్కంపేటకు చెందిన ప్రసాద్, రియాజ్ పోలీస్ స్టేషన్ కి వెళ్లారు. ఏడుకొండలు చనిపోయేంతవరకు వారిని పోలీస్ స్టేషన్ లోనే ఉంచారు. ఏడుకొండలు రాకపోతే పోలీసులను పంపితే,మీరు (పోలీసులు) పెట్టే చిత్రహింసలను తట్టుకోలేక పురుగుల మందు తాగానని చెప్పినా కూడా పట్టించుకోకుండా, ప్రైవేట్ కారులో పోలీసులు ఏడుకొండల్ని తీసుకు వెళ్లడంతో మార్గమధ్యలో మరణించాడు.కానీ ఎస్పీ గారు సిసి ఫుటేజ్ పరిశీలించామని ముద్దాయిలను స్టేషన్ బెయిల్ ఇచ్చిన తర్వాత తిరిగి పిలువలేదని చెబుతున్నారు. ఆరోగ్యం బాగాలేదని గ్రామస్తులు ఫోన్ చేస్తే పోలీసులు వచ్చారని ఎస్పీగారు తెలియజేయడం హాస్యాస్పదం. గ్రామంలో ఎవరికైనా ఆరోగ్యం బాగ లేకపోతే 108, అంబులెన్స్ కు ఫోన్ చేస్తారు కానీ, పోలీస్ స్టేషన్ కి ఎవరైనా చేస్తారా,పోలీసులు ఏడుకొండలు కేసులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఏడుకొండలు ప్రాణాలు పోయాయి.జిల్లాలో పోలీసుల పనితీరుకు ఇది నిదర్శనం.

పోలీసుల నిర్లక్ష్యానికి ఒక ప్రాణం బలై, అతని కుటుంబం రోడ్డున పడింది.ఏడుకొండలు మృతిని రాజకీయాలకు వాడుకుంటున్నారు అతని కుటుంబ పరిస్థితి గురించి ఆలోచన చేయడం లేదు.ఈ మొత్తం వ్యవహారంలో ఒక కానిస్టేబుల్ను బలి చేసి చేతులు దులుపుకుంటామంటే సహించం. ఏడుకొండలు మృతిపై ప్రభుత్వం నైతిక బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఏడుకొండలు మృతి పై హోంమంత్రి జ్యూడిషియల్ ఎంక్వైరీ వేయాలి. ఏడుకొండలను చిత్రహింసలకు గురిచేసిన మనుబోలు ఎస్సైని విధులనుండి తొలగించాలి.బుచ్చి పోలీస్ స్టేషన్ మాదిరిగా మనుబోలు పోలీస్ స్టేషన్ ను కూడా పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలి.బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా అందించి, ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఏడుకొండలు కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉండి, పోరాటం చేస్తుంది.

# నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించేందుకు వ్యాపారులు సహకరించాలి

## ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు





**నెల్లూరు, జూలై 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు అధ్యక్షతన ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి జిల్లాలోని రైస్ మిల్లర్లు, దాల్ మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులు హాజరయ్యారు. సమావేశంలో జిల్లాలో గత నెల రోజుల్లో నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరిగిన అంశాన్ని సమీక్షించారు. ధరల పెరుగుదలకు గల కారణాలపై వ్యాపారులతో జాయింట్ కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.

**ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ,** ప్రజలు నిత్యం వినియోగించే కందిపప్పు, మినపప్పు, వంట నూనెలు, బియ్యం ధరలు ఈ నెలలో అధికంగా పెరిగాయని తెలిపారు. ధరలను తగ్గించేందుకు రైస్ మిల్లర్లు, దాల్ మిల్లర్లు, వ్యాపారులు జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.

ముఖ్యంగా బియ్యం ధరలు అధికంగా పెరిగిన నేపథ్యంలో, మిల్లర్లు సమన్వయంతో వ్యవహరించి ధరలను తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. దీనికి స్పందించిన మిల్లర్లు, వ్యాపారులు బియ్యం, పప్పుధాన్యాల ధరలను కిలోకు రూ. 5 నుంచి రూ. 9 వరకు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అదేవిధంగా నిత్యావసర వస్తువుల ధరలను అనవసరంగా పెంచకుండా, ప్రజల అవసరాలకు అనుగుణంగా తగినంత సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. రైతు బజార్లలో కూడా నిత్యావసర వస్తువుల విక్రయానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి పుల్లయ్య, మార్కెటింగ్ శాఖ ఏడీ అనిత, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఏఎస్‌వో లక్ష్మీనారాయణ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన రైతుల అభ్యున్నతి ముందడుగు: రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం. ధారు నాయక్

## ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులకు పంట రుణాలపై హర్షం

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 16**

విజయపురిసౌత్ :రాష్ట్రంలో అటవీ హక్కుల చట్టం ( ఆర్ఓఎఫ్ఆర్ ) కింద భూ హక్కుల పట్టాలు పొందిన గిరిజన రైతులకు వ్యవసాయ పెట్టుబడి అవసరాల కోసం బ్యాంకుల ద్వారా పంట రుణాలు మంజూరు చేసే కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగాలు ప్రత్యేకంగా అమలు చేస్తున్నాయని రాష్ట్ర టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీ యం. ధారు నాయక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో గిరిజన సంక్షేమ శాఖ, వివిధ జాతీయ బ్యాంకులు మరియు సహకార బ్యాంకుల యొక్క సమన్వయంతో అర్హులైన ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులకు రుణాల మంజూరు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో అమలవుతున్న ఈ కార్యక్రమం



ద్వారా గిరిజన రైతులు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితర వ్యవసాయ పెట్టుబడులను సకాలంలో సమకూర్చుకొని తమ భూములను సాగులోకి తీసుకురావడానికి అవకాశం కలుగుతుందని ఆయన వివరించారు. ఈ రుణ సదుపాయం ద్వారా గిరిజన రైతుల వ్యవసాయోత్పత్తి పెరగడంతో పాటు వారి ఆదాయం,జీవనోపాధి మరియు జీవన ప్రమాణాలు మరింత బలోపేతం కావడం కూటమి ప్రభుత్వ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.

అర్హులైన ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులందరూ తమ భూ హక్కుల పట్టా, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు మరియు ఇతర అవసరమైన పత్రాలతో సంబంధిత బ్యాంకు శాఖలను లేదా గిరిజన సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ధారు నాయక్ కోరారు. గిరిజన రైతుల ఆర్థిక స్వావలంబన, స్థిరమైన వ్యవసాయాభివృద్ధి దిశగా ఈ కార్యక్రమం ఒక కీలకమైన ముందడుగుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా లక్ష్మీపురం జగన్నాథస్వామి రథోత్సవం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన లక్ష్మీపురం శ్రీవేంకటేశ్వర సంతాన గోపాల జగన్నాథస్వామి ఆలయంలో రథయాత్ర ఉత్సవాలు గురువారంఅత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామివారు మొదటి రోజు భక్తులకు మత్స్యావతారంలో దర్శనమిచ్చి భక్తుల నీరాజనాలు అందుకున్నారు. సాయంత్రం ఆలయ అర్చకులు సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథస్వామి వారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై ప్రతిష్ఠించారు.

సంధ్యా సమయంలో ఆలయం నుండి ప్రారంభమైన రథోత్సవం, క్షేత్రంలోని ప్రధాన పురవీధుల గుండా కోలాహలంగా సాగింది. భక్తుల కోలాటం, భజనలు, చిన్నారుల నృత్యాలు మరియు "జయ జయ జగన్నాథ" నామస్మరణలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రథాన్ని లాగుతూ స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

# గత ప్రభుత్వంలో టెంకాయలు కొట్టి వదిలేసిన పనులు

- **గుమ్మడి కాయలు కొట్టి ప్రారంభించాం.**
- **స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి.**
- **నాయుడుపాలెం పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**




**నెల్లూరు, జులై 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

గత ప్రభుత్వంలో టెంకాయలు కొట్టి వదిలేసిన ఎన్నో పనులను గుమ్మడికాయలు కొట్టి టిడిపి ప్రభుత్వంలో పూర్తి చేసి ప్రారంభించామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గురువారం రాత్రి కొడవలూరు మండలం నాయుడుపాలెంపంచాయతీలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవ పనులలో ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామాలు అభివృద్ధి సాధిస్తున్నాయని,దేశంలో రెండవ స్థానం పంచాయతీరాజ్ శాఖ నిలిచిందన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేయడంతో పాటు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని వీటిక అందరూ సంసిద్ధమై ఉండాలన్నారు. సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు ఓటు చెక్ చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలని అలాఉంటేనే గ్రామం అభివృద్ధిజరుగుతుందని సూచించారు.

రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయం నందు ప్రత్యేక పూజలు



**మొగల్తూరు జూలై 16 జనసముద్రం**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నందు గురువారం ఆలయ అర్చకులు వాడపల్లి భాస్కర మూర్తి బాబా వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు సామూహిక హారతి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# కుప్పారెడ్డిపాలెం ప్రధాన కేంద్రంగా గోవుల అక్రమ రవాణా

**నెల్లూరు, జులై 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఉమ్మడి నెల్లూరు జిల్లా కుప్పారెడ్డిపాలెం కేంద్రంగా ఆవులు, ఎద్దులు అక్రమ రవాణా అక్రమ వ్యాపారంలో ప్రధాన సూత్రధారిగా సూళ్లూరుపేట వాసి మాంసం విక్రయాలకు తరలిస్తున్నట్లు సమాచారం అక్రమ రవాణా సాగడానికి అధికారుల సహకారం ఉందనే అనుమానం

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని హిందూ ధర్మాన్ని అనుసరిస్తున్న కొందరు ప్రయత్నిస్తూ గోవును ఒక దేవత మూర్తిగా భావించి పూజిస్తుంటే, కొందరు అక్రమ వ్యాపారులు అలాంటి గోవులను వాటి సంతతి అయిన ఎద్దులతో వ్యాపారం

సాగిస్తున్నారు. సూళ్లూరుపేటకు చెందిన ఓ అజ్ఞాతవాసి కుప్పారెడ్డి పాలెం కేంద్రంగా గోవుల సంపదను అక్రమంగా పలు రాష్ట్రాలకు తరలించి కాసులు పోగేసుకుంటున్నారు. ఉత్తరాది రాష్ట్రాల నుండి భారీ కంటైనర్ వాహనాల్లో ఈ కేంద్రానికి దిగుమతి చేసుకొని ఇక్కడ నుండి పలు రాష్ట్రాలకు భారీ వాహనాల్లో తరలిస్తున్నారు. గోవులు, ఎద్దుల మాంసానికి కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉండడంతో వారి నుంచి వచ్చిన ఆర్డర్ ను బట్టి పశువులను పంపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం గోవులతో పాటు, ఎద్దులను మాంసం విక్రయాలకు తరలించకూడదని, గేదె, జాతికి చెందిన వాటి మాంసాన్ని మాత్రమే తరలించే వెసులుబాటు కల్పించింది. కానీ మన ప్రాంతం నుండి భారీ వాహనాల్లో తరలిపోతున్న ఏ అధికారి కట్టడి చేసి గోవుల సంపదను పరిరక్షించ లేని పరిస్థితి ఉంది. నాడు ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో గోవులు, ఎద్దులు అన్నా! నేడు పల్లె ప్రాంతాల్లో సైతం పశు సంపద కనుమరుగవుతుంది. అనుమతులు లేని అనధికారిక అక్రమ రవాణా కేంద్రంగా కుప్పారెడ్డిపాలెంలో

పశువుల తరలింపు నిర్విరామంగా కొనసాగుతోంది.



ఈ వ్యవహారంలో రవాణా సూత్రధారి కి స్థానికుల సహకారం, ఒక ప్రభుత్వ శాఖ సిబ్బంది అండదండలతో పశువుల రవాణా సజావుగా సాగుతున్నట్లు కొంత సమాచారం. మండల కేంద్రానికి కిలోమీటరు పరిధిలో, జాతీయ రహదారికే ప్రక్కనే అనధికారిక అక్రమ వ్యాపారం సజావుగా సాగుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ కేంద్రానికి దిగుమతి అవుతున్న పశువులకు అవసరమైనంత ఆహారం అందించక, చాలీచాలని నీటిని ఏర్పాటు చేయడంతో

వాటి ఆహార అవసరాలు కూడా సమకూర్చలేకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అధికారులు చర్యలు చేపడుతారా,వారి ప్రలోభాలకు లోబడి వదిలేస్తారా కొందరి ప్రశ్నగా ఉంది.

**కార్యదర్శి వివరణ**

అక్రమ రవాణా కేంద్రం ఏకొల్లు గ్రామపంచాయతీ పరిధిలో ఉంది. ఈ సంఘటనపై కార్యదర్శిని వివరణ కోరగా నాకు తెలియదు, ఎవరూ చెప్పలేదు, పరిశీలించి చట్ట విరుద్ధంగా సాగుతున్నట్లయితే చర్యలు

తీసుకుంటానని కార్యదర్శి వివరణ ఇచ్చారు.

# మునికూడలిలో 'మ్యాజిక్ డ్రెయిన్' పనుల పరిశీలన



**తూర్పుగోదావరి/సీతానగరం/జూలై 16 /జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండలంలోని మునికూడలిగ్రామంలో జరుగుతున్న మ్యాజిక్ డ్రెయిన్, కమ్యూనిటీ సోక్‌పిట్ పనులను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అడిషనల్ కమిషనర్ ఎమ్. శివప్రసాద్, చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ బి. గోపీచంద్ శుక్రవారం

పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య మెరుగుదలకు ఈ పనులు ఎంతో

దోహదపడతాయని, మిగిలిపోయిన పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను

ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ. నాగ మహేశ్వరరావు, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ జివివిబి సురేష్, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ ఎస్. నరేష్ బాబు, ఎంపిడివో భారతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్, ఎపివో సత్యవతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హనుమా, పంచాయతీ సెక్రెటరీ, టెక్నికల్ అసిస్టెంట్ సింహాద్రి, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపులు

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.16.**


గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాథపురం లో వేంచేసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యందు భక్తులచే సమర్పించబడిన కానుకలు మొక్కుబడుల హుండీలను దేవాదాయ శాఖ తనిఖీదారు ఉయ్యూరు సుధాకర్ పర్యవేక్షణలో ఆలయ

కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి మరియు భక్తుల మరియు సచివాలయ రెవెన్యూ సిబ్బంది వార్ల సమక్షంలో తెరచి లెక్కించగా సుమారు మూడు నెలల 20 రోజులకు గాను నగదు రూపంలో

రూ. 4,42,743/- నాలుగు లక్షల నలభై రెండు వేల ఏడువందల నలభై మూడు రూపాయలు మరియు బంగారం ఏడు గ్రాముల 200 మిల్లీ గ్రాములు మరియు వెండి 474 గ్రాములు వచ్చినట్టు ఆలయ



కార్యనిర్వహణాధికి వేణుగోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల చైర్మన్ లింగం శివరామ ప్రసాద్, నిమ్మగడ్డ వెంకట కృష్ణారావు, చందు శ్రీనివాసరావు, రాజేశ్వరరావు సాంబశివరావు, హేమ, రాజ్యలక్ష్మి మరియు అర్చక స్వామి వేదాంతం అప్పలచార్యులు,భజన కోలాటం సభ్యులు పాల్గొని ఉన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram